జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి ఆదివారం 6 ఏప్రిల్ 2025 సంపుటి : 15 సంచిక : 211 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




# ప్రసాద్ సీడ్స్.. లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణానికి సహాయం



## రూ. 10 కోట్లు ఇవ్వనున్నట్లు ప్రసాద్ సీడ్స్ చైర్మన్ ప్రసాద్

## అభినందించిన సీఎం చంద్రబాబు

## సీఎం పిలుపుతో పీ4కి అనూహ్య స్పందన

**ప్రజాజ్యోతి అమరావతి**

అట్టడుగున ఉన్న పేదల అభ్యున్నతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన పీ4 కార్యక్రమానికి అనూహ్య స్పందన వస్తోంది. ముఖ్యమంత్రి పిలుపు మేరకు... పేదలకు చేయూతను అందించేలా పీ4 కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేందుకు సంపన్నవర్గాలు ముందుకొస్తున్నాయి. ఇప్పటికే పలువురు పారిశ్రామిక వేత్తలు మార్గదర్శకులుగా ఉండి...బంగారు కుటుంబాలకు సాయంగా నిలుస్తున్నారు. ఈ క్రమంలో ఏకంగా సొంత నిధులతో ఒక లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మించి ఇవ్వడానికి గుంటూరు జిల్లాలో ఒక పారిశ్రామిక వేత్త ముందుకు వచ్చారు. గుంటూరు జిల్లా కాకమాను మండలంలో రైతులు సాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొమ్మమూరు కెనాల్ ద్వారా నీటి సౌకర్యం ఉన్నా... చివరి భూములకు నీరు అందడం లేదు. ఇక్కడ లిఫ్ట్ నిర్మిస్తే ఈ ప్రాంత రైతుల కష్టాలు తీరతాయి. దీంతో ఈ సమస్యను పరిష్కరించడానికి పి4పై సిఎం ఇచ్చిన పిలుపును అందుకుని ప్రసాద్ సీడ్స్ అధినేత ప్రసాద్ ముందుకు వచ్చారు. తమ సొంతూరులో - మిగతా3లో




# 80 వేల సంఘాలకు రూ.8 వేల ఋణాలు

## కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల ద్వారా లక్ష మందికి లబ్ది

## లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన పురపాలక శాఖ మంత్రి నారాయణ

**ప్రజాజ్యోతి అమరావతి**

మహిళా వ్యాపారాభివృద్ధిలో భాగంగా పలువురి లబ్ధిదారులకు బ్యాంకు లింకేజీ ద్వారా మంజూరైన రూ. 143.55 కోట్లు, పీఎం స్వానిధి ద్వారా రూ. 2.21 కోట్లు రుణాలకు సంబంధించిన చెక్కును పురపాలక శాఖ మంత్రి నారాయణ చేతుల మీదుగా శనివారం లబ్ధిదారులకు అందజేశారు. అంతేకాకుండా అత్యుత్తమ ప్రతిభ కలిగిన ఇ%-% ఎంటర్‌ప్రెన్యూర్లకు (ప్రతి జిల్లా నుండి ఒక్కరికి) ప్రశంస, ఎక్సలెన్స్ సర్టిఫికెట్లు అందజేశారు. స్వయం సహాయక సంఘ మహిళల కొరకు అధికారిక వెబ్‌సైట్, మహిళాకాశం యాప్, పట్టణ నిరాశ్రయుల వసతి గృహం కొరకు - మిగతా3లో

# ఆస్తులపై అందుకే షర్మిల దుష్ప్రచారం'




## డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే చంద్రబాబు ఆమెను తెరపైకి తీసుకొచ్చారని

## 'షర్మిల చెబుతున్న ఆస్తులు దర్యాప్తు సంస్థల నియంత్రణ లో ఉన్నాయి

## ఆ ఆస్తులు ఇవ్వలేదంటూ వైఎస్ షర్మిల దుష్ప్రచారం చేస్తున్నారు

## జగన్ - షర్మిల మధ్య కుదిరిన ఒప్పందం క్లియర్‌గా ఉంది

**ప్రజాజ్యోతి అనంతపురం**

ఆస్తుల పంపకాల విషయంలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై షర్మిల చేస్తున్న ఆరోపణలను మాజీ ఎమ్మెల్సీ వేంపల్లి సతీష్ రెడ్డి ఖండించారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే చంద్రబాబు ఆమెను తెరపైకి తీసుకొచ్చారని అన్నారాయన. హత్యకు గురైన వైఎస్సార్‌సీపీ కార్యకర్త లింగమయ్య కుటుంబాన్ని ఈ నెల 8వ తేదీన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శించనున్నారు. ఈ నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు వైఎస్సార్‌సీపీ నేతలు శనివారం భేటీ నిర్వహించారు. అనంతరం సతీష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. 'షర్మిల చెబుతున్న - మిగతా3లో

# తాను దంతేశ్వరి మాత ఆశీస్సులు పొందా

- మావోయిస్టులకు అమిత్ షా సవాల్
- వచ్చే నవరాత్రి నాటికి ఎర్ర బీభత్సం అంతం కావాలన్నారు.
- ప్రపంచానికి చాటి చెప్పే పాండుం ముగింపు కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది
- మోదీ నుంచి తానొక సందేశం తెచ్చా.. వచ్చే ఏడాది దేశంలోని ప్రతీ గిరిజన జిల్లా నుంచి కళాకారులను ఒకే పేరుతో బస్తర్ పాండుం ఉత్సవాలకు తీసుకొస్తాం"





# బెంగాల్‌లో రామనవమి ఊరేగింపునకు కోర్టు గ్రీన్‌సిగ్నల్

కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లో శ్రీరామ నవమి ఊరేగింపులకు అవాంతరం తొలిగిపోయింది. రామనవమి ఊరేగింపులు నిర్వహించుకునేందుకు హిందూ సంస్థలకు కోల్‌కతా హైకోర్టు అనుమతి ఇచ్చింది. గత ఏడాది శ్రీరామనవమి వేడుకల్లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకోవడంతో ఈ ఏడాది ఊరేగింపులకు అనుమతి ఇవ్వరాదని బెంగాల్ పోలీసులు నిర్ణయించారు. ఈ నిర్ణయాన్ని హైకోర్టు తోసిపుచ్చింది. కొన్ని షరతులతో హౌరాలో రామనవమి ఊరేగింపులు నిర్వహించుకునేందుకు అనుమతి ఇచ్చింది. ఊరేగింపులో పాల్గొనే వారు ఎలాంటి ఆయుధాలు కానీ, కర్రలు కానీ కలిగి ఉండరాదని, వారి సంఖ్య 500కు పరిమితం చేయాలని, డీజేలు అనుమతించరాదని, ఊరేగింపు వెళ్లే రూట్‌ను కచ్చితంగా పాటించాలని, ఊరేగింపులో పాల్గొనే వారు ఐడీ కార్డు ప్రతిని పోలీసులకు అందచేయాలని కోర్టు షరతులు విధించింది. రామనవమి ఊరేగింపునకు అనుమతించాలని హౌరా జిల్లా పోలీసులను హిందూ సంస్థలు కోరాయి. అయితే 2023, 2024లో రామనవమి ఊరేగింపు సందర్భంగా హింసాత్మక ఘటనలు, రాళ్లు రువ్వుడు ఘటనలు చోటుచేసుకున్నందున అనుమతి ఇవ్వలేమని పోలీసులు నిరాకరించారు. ఈ నిర్ణయాన్ని అంజని పుత్ర సేన, విశ్వహిందూ పరిషత్ వంటి హిందూ సంస్థలు హైకోర్టులో సవాలు చేశాయి. అయితే కోర్టు నిర్ణయం హిందూ సంస్థలకు అనుకూలంగా వచ్చింది.



# ఇంటి రూఫ్‌పై రెండు కుటుంబాలు ఘర్షణ.. తర్వాత ఏం జరిగిందంటే?

ముంబై: రెండు కుటుంబాలకు చెందిన వారు ఇంటి రూఫ్‌పై ఘర్షణ పడ్డారు. ఉన్నట్టుండి ఆ రూఫ్ కూలిపోయింది. దీంతో సుమారు పది మంది కూలిన రూఫ్‌తో పాటు కిందపడ్డారు. అయితే ఎవరూ పెద్దగా గాయపడలేదు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మహారాష్ట్రలోని థానే జిల్లాలో ఈ సంఘటన జరిగింది. భివాండిలోని దేనేనగర్‌లో రెండు కుటుంబాల మధ్య వాగ్వాదం జరిగింది. ఫోన్ కాల్‌లో మాటల దూషణపై మొయినుద్దీన్ నస్రుద్దీన్ షేక్, నస్రుద్దీన్ ఇమాముద్దీన్ షేక్ కుటుంబాల మధ్య గొడవ జరిగింది. వాగ్వాదం ముదరడంతో వారి మధ్య ఘర్షణకు దారి తీసింది. కాగా, ఇరు కుటుంబాలకు చెందిన సుమారు పది మంది తోసుకుని కొట్టుకునేందుకు ప్రయత్నించారు. ఈ ఘర్షణలో ఆ రూఫ్ ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో వారంతా కింద ఉన్న గదిలో పడిపోయారు. అయితే అదృష్టవశాత్తూ ఎవరికీ తీవ్ర గాయాలు కాలేదు. ఆ ఇల్లు మాత్రం ధ్వంసమైంది. దీంతో ఇంటి యజమానికి నష్ట పరిహారం చెల్లించేందుకు ఆ రెండు కుటుంబాలు అంగీకరించాయి. ఆ తర్వాత ఘర్షణపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. మరోవైపు కోట్లాట సందర్భంగా వారున్న రూఫ్ కూలిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.





# ఓల్డ్ ఏజ్ హోమ్‌కు పంపుతావా.. లేదా.. ? భర్తపై భార్య దాడి



**గ్వాలియర్:** ఇది భార్య భర్తల మధ్య చోటు చేసుకున్న రగడ. అత్తను ఓల్డ్ ఏజ్ హోమ్ లో జాయిన్ చేయమని డిమాండ్ చేస్తోంది కోడలు. అందుకు కొడుకు ఒప్పుకోవడం లేదు. అమ్మను ఓల్డ్ ఏజ్ హోమ్ లో జాయిన్ చేయడమేంటని పట్టుపట్టుకుని కూర్చున్నాడు. ఇక్కడ ఎవరు చెప్పినా వినే ప్రసక్తే లేదని భార్యకు తేల్చిచెప్పాడు. ఇది గత కొన్ని నెలలుగా వీరిద్దరి మధ్య చోటు చేసుకున్న సంఘర్షణ. ఇది కాస్తా వివాదానికి దారి తీసింది. తన మాట విననందుకు కుటుంబ సభ్యుల్ని పిలిపించింది భార్య. ఈ విషయంలో భర్తతో అమీతుమీ తేల్చుకోవడాని సిద్ధమైంది. ఈ క్రమంలోనే కుటుంబ సభ్యులతో ఆమె భర్త గొడవపడ్డాడు.. అయితే భర్తపై భార్య తరపు బంధువులు దాడికి దిగారు. తన కొడుకును ఒక్కడిని చేసి దాడి చేస్తున్నారని తల్లి పరుగెత్తుకొచ్చింది. కొడుకును రక్షించాలని తాపత్రాయపడింది. మరి కోడలు ఊరుకుంటుందా.. అత్తను జట్టు పట్టుకుని కిందకు పడేసింది. పడిపోయిన అత్తపై మళ్లీ మళ్లీ దాడి చేసింది సదరు కోడలు. వివరాల్లోకి వెళితే.. గ్వాలియర్ కు చెందిన విశాల్ బత్రా, నీలిక భార్యా భర్తలు. వీరితో కలిసి విశాల్ తల్లి ఉంటోంది. 70 ఏళ్లు పైబడ్డ వయుసులో కొడుకును ఆశ్రయించింది. తన తల్లిని చూసుకోవాలనే బాధ్యతను గ్రహించిన విశాల్.. తల్లిని తన ఇంట్లోనే పెట్టుకున్నాడు. అయితే కోడలు ఊరుకోలేదు. ఎంతకాలం ఈ ముసలామెను ఇంట్లో ఉంచుతావంటూ భర్తతో పదే పదే గొడవ పడేది. ఇలా ఏడాదికి పైగానే గడిచింది. ఎంతకాలమైనా తన వద్దే తల్లి ఉంటుందని భర్త తెగేసి చెప్పాడు. దాంతో ఆగ్రహించిన భార్య.. తన బంధువుల్ని గొడవకు పురామాయించింది. ఎలాగైనా సరే అత్తను ఇంట్లో నుంచి పంపించాలని భీష్మించుకుని కూర్చొంది. విశాల్ ఇంటికి వచ్చిన 'పెద్దలు'( భార్య తరప/ బంధువులు) అతనిపై దాడికి పూనుకున్నారు. ఇద్దరు వ్యక్తులు కలిసి విశాల్ పై దాడికి దిగారు. దీన్ని చూసిన విశాల్ తల్లి దాన్ని ఆపడానికి యత్నించింది. ఇక్కడ కోడలు అమాంతం అత్త మీదకు దూకి ఆ పెద్దామెను జట్టు పట్టుకుని ఈడ్చేసింది. ఈ క్రమంలోనే ఆమె కిందపడిపోయినా మళ్లీ మళ్లీ దాడి చేసింది. ఈ ఘటనను ఇండియన్ ప్రైవేట్ న్యూస్ ఏజెన్సీ ఐఏఎన్ఎస్ తో సహా పలు జాతీయ చానళ్లు వెలుగులోకి తెచ్చాయి.

**నా భార్య వేధిస్తోంది.. చివరకు దాడి చేసింది..**

దీనిపై ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్ కు వెళ్లిన విశాల్.. బయట మీడియాతో మాట్లాడారు. ' నేను నా ఇంటిలో దాడికి గురయ్యాను. సుమారు 10 నుంచి 15 మంది వరకూ నా ఇంటికి వచ్చి నన్ను, మా అమ్మపై దాడి చేశారు. నా తల్లిని బయటకు పంపేయమని నా భార్య వేధిస్తోంది. దీన్ని నేను కాదనడంతో నాపై దాడికి చేయించింది. నీలిక సోదరుడు, తండ్రి కలిసి మమ్మల్ని దారుణంగా కొట్టారు. ఈ విషయంలో భార్య నీలిక నన్ను రోజూ తీవ్రంగా తిడుతూ ఉంటోంది. ఈ విషయంలో న్యాయం చేయాలని కోరుతూ ఎస్పీ ఆఫీస్ కు వచ్చాను' అని విశాల్ తెలిపాడు.

# కూలిన నాలుగు షాపులు.. శిథిలాల కింద చిక్కుకున్న కొందరు

**లక్నో:** నాలుగు షాపులు కూలిపోయాయి. ఈ సంఘటనలో పలువురు వ్యక్తులు శిథిలాల కింద చిక్కుకున్నారు. పోలీసులు, అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఐదుగురిని రక్షించారు. శిథిలాల కింద చిక్కుకున్న ఇద్దరిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో ఈ సంఘటన జరిగింది. సికంద్రా ప్రాంతంలో హౌసింగ్ డెవలప్‌మెంట్ (ఆవాస్ వికాస్) డిపార్ట్‌మెంట్ నిర్మించిన షాపులను పునరుద్ధరిస్తున్నారు. అయితే శనివారం ఈ పనులు చేస్తుండగా నాలుగు షాపులు కూలిపోయాయి. కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు, అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఏడుగురు వ్యక్తులు శిథిలాల కింద చిక్కుకున్నట్లు తెలుసుకున్నారు. జేసీబీలతో సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల నుంచి ఐదుగురిని కాపాడారు. మరో ఇద్దరు వ్యక్తులను కూడా శిథిలాల నుంచి బయటకు తీసేందుకు ప్రయత్నిస్తున్నారు. ముందు జాగ్రత్త కోసం అంబులెన్స్‌లను అక్కడకు రప్పించారు.



## తాను దంతేశ్వరి మాత ఆశీస్సులు పొందా


**ఛత్తీస్‌గఢ్:** దంతేవాడ జిల్లాలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యటించారు. దంతేశ్వరి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పాండుం ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ తాను దంతేశ్వరి మాత ఆశీస్సులు పొందానని.. వచ్చే నవరాత్రి నాటికి ఎర్ర బీభత్సం అంతం కావాలన్నారు. బస్తర్ గొప్ప గిరిజన సంస్కృతిని దేశానికి, ప్రపంచానికి చాటి చెప్పే పాండుం ముగింపు కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అమిత్ షా అన్నారు. ఇదే వేదికపై నుంచి మావోయిస్టులకు ఆయన గట్టి సవాలు విసిరారు. బస్తర్ గిరిజనుల అభివృద్ధిని మావోయిస్టులు ఆపలేరన్నారు. ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టులకు అమిత్‌షా పిలుపునిచ్చారు. మోదీ నుంచి తానొక సందేశం తెచ్చా.. వచ్చే ఏడాది దేశంలోని ప్రతీ గిరిజన జిల్లా నుంచి కళాకారులను ఒకే పేరుతో బస్తర్ పాండుం ఉత్సవాలకు తీసుకొస్తాం" అని అమిత్ షా ప్రకటించారు. బస్తర్ పాండుంకు అంతర్జాతీయ హోదా ఇవ్వడానికి బీజేపీ ప్రభుత్వం ప్రపంచం నలుమూలల నుంచి రాయబారులను బస్తర్‌కు తీసుకువస్తుందంటూ ఆయన చెప్పుకొచ్చారు.

## ఆ టీచర్ల కుటుంబాల్లో అంతా కన్నీటి వరదే



ఇది ఏ ఒక్కరి పరిస్థితో కాదు.. సుమారు 25 వేల మందికిపైగా ఉద్యోగస్తుల పరిస్థితి. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఇదే టాపిక్. 2016 టీచర్ల నియమాకాల రద్దు టాపిక్.. ప్రస్తుతం హాట్ టాపిక్ అయ్యింది. ఎంతో హాయిగా తమ జీవితాల్లోకి వెలుగొచ్చిందని అనుకుంటుండగానే వారి జీవితాల్లో చీకటి అలుముకుంది. టీచర్లగా ఉద్యోగాలు చేస్తూ సంఘంలో ఎంతో గౌరవంగా బతుకుతున్న వారి జీవితాలను కారు మబ్బు అలుముకుంది. తమ నియామకాలు చెల్లవని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో టీచర్ల జీవితాలు అగమ్యగోచరంగా మారాయి. దేశ అత్యున్నత ధర్మాసనం తీర్పు ఇలా ఉంటే ఇక ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఆ టీచర్ల కుటుంబాల్లో కన్నీటి వరదలే తారసపడుతున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో 2016 నుంచి పనిచేస్తున్న 25 వేల మంది ఉపాధ్యాయులు, సిబ్బంది నియామకాలను సుప్రీంకోర్టు రద్దు చేస్తూ రెండు రోజుల క్రితం తీర్పు ఇవ్వడంపై ఆ టీచర్ల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. టీచర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్ నియమాకాలు కలిపి 25 వేల 753 పోస్టులను చెల్లవంటూ సుప్రీంకోర్టు నుంచి తీర్పు వచ్చిన నేపథ్యంలో వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక తమ జీవితాలు ఇంతేనా.. అంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు. ఎందుకిలా జరిగింది.. మాకే ఎందుకు ఇలా జరిగింది అంటూ మౌనంగా రోదిస్తున్నారు. 2016లో టీచర్ గా నియమించబడ్డ రజత్ హల్దార్ మాట్లాడుతూ.. ' మాకు మాటలు రావడం లేదు. మేము అర్హత సాధించిన టీచర్లం. మాకు ఎటువంటి ఆరోపణలు లేవు. సుమారు 19 వేల మంది టీచింగ్ స్టాఫ్ పై ఎటువంటి అభ్యంతరాలు లేవు. కానీ మమ్మల్ని వారు అనర్హులు అంటూ సుప్రీంకోర్టు ప్రకటించడంతో మాకు ఏమీ చెప్పుకోవాలో.. ఎవరి చెప్పుకోవాలో తెలయని స్థితిలో ఉన్నాం. సుప్రీంకోర్టు తీర్పుతో మాకు అన్యాయం జరిగింది. ఇది న్యాయబద్ధమైన తీర్పు కాదు. ఏ దర్యాప్తు సంస్థలు కూడా మా నియామకం చట్టబద్ధతలో జరగలేదని చెప్పలేదు. మేము ఎటువంటి తప్పు చేయలేదు' అంటూ గద్గద స్వరంతో చెప్పుకొచ్చాడు. కాగా, వెస్ట్ బెంగాల్‌లో 2016 నుంచి పనిచేస్తున్న 25 వేల మంది ఉపాధ్యాయులు, సిబ్బంది నియామకాలను సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ మేరకు 2024లో కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. నియామకాల్లో భారీ అక్రమాలు, అవకతవకలకు పాల్పడిన పశ్చిమబెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్(డబ్ల్యూబీఎస్ఎస్సీ)కు అత్యున్నత న్యాయస్థానం తలంటింది. మొత్తం 25,753 మంది ఉపాధ్యాయులు, సిబ్బంది నియామకాల్లో అవకతవకలను, లోపాలను ఉద్దేశపూర్వకంగానే కప్పిపుచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ..మొత్తం నియామకాలు చెల్లవని తీర్పు వెలువరించింది. మళ్లీ నియామకాలు చేపట్టాలని మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌ల ధర్మాసనం గురువారం ఆదేశించింది. మరికొద్ది నెలల్లో అసెంబ్లీకి ఎన్నికలు జరగనుండగా చోటుచేసుకున్న ఈ పరిణామం మమతా సర్కారు గట్టి ఎదురుదెబ్బగా విశ్లేషకులు చెబుతున్నారు.

## మద్యం మత్తు కాదు..
## ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులో షాకింగ్ విషయాలు



**గాంధీనగర్:** వడోదరా కారు ప్రమాదం కేసులో విస్తుపోయే విషయం ఒకటి వెలుగు చూసింది. ఈ కేసులో నిందితుడు రక్షిత్ చౌరాసియా తానేం మద్యం సేవించి బండి నడపలేదంటూ మొదటి నుంచి వాదిస్తున్నాడు. అయితే.. తాజాగా తేలింది ఏంటంటే అతను, అతని స్నేహితులు గంజాయి తీసుకుని కారు నడిపారని!. మార్చి 13వ తేదీన హోలీనాడు వడోదరా కరేలీబాగ్‌లోని అమ్రపాలి చౌరస్తాలో ఘోరం చోటు చేసుకుంది. 23 ఏళ్ల న్యాయ విద్యార్థి రక్షిత్ చౌరాసియా తన ఇద్దరు స్నేహితులతో కలిసి కారు ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ పలు వాహనాలకు మీదకు దూసుకెళ్లాడు. ఈ ప్రమాదంలో ఓ మహిళ అక్కడికక్కడే మరణించగా.. మరో ఏడుగురుకి గాయాలయ్యాయి. ఈ ఘటన అక్కడ ఉన్న కెమెరాల్లో రికార్డయ్యింది. అంతేకాదు.. ఘటన తర్వాత కూడా చౌరాసియా ఏదో మత్తులో జోగుతూ "ఇంకో రౌండ్.. ఇంకో రౌండ్.. ఓం నమఃశివాయ" అంటూ మాట్లాడిన మాటలు కూడా వైరల్ అయ్యాయి. దీంతో అతను మద్యం సేవించి బండి నడిపి ఉంటాడని అంతా భావించారు. అయితే ఆ వాదనను అతను, ఆ టైంలో అతనితో పాటు మరో ఇద్దరు స్నేహితులు తోసిపుచ్చుతూ వచ్చారు. ఘటన జరిగిన మరుసటిరోజే పోలీసులు అతన్ని అరెస్ట్ చేశారు. అతనిది ఉత్తర ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌గా పోలీసులు ప్రకటించారు. అయితే కారు గుంతలో పడిపోయి ఎయిర్‌బ్యాగ్స్ తెరుచుకున్నాయని.. అందువల్లే తనకేం కనబడక ఆ ప్రమాదం జరిగిందని రక్షిత్ వాదించాడు. కావాలంటే బాధిత కుటుంబాన్ని తాను పరామర్శించి.. పరిహారం అందజేస్తానంటూ ప్రకటించాడు. ఈ క్రమంలో.. వాళ్ల నుంచి బ్లడ్ శాంపిల్స్ సేకరించిన ఫోరెన్సిక్ సైన్స్ లాబోరేటరీ 20 రోజుల తర్వాత ప్రాథమిక నివేదిక వెల్లడించింది. అందులో రక్షిత్ గంజాయి సేవించి ఉన్నారని తేలింది. దీంతో ఎడీపీఎస్ యాక్ట్ 1985 ప్రకారం పోలీసులు రక్షిత్‌తోపాటు అతని స్నేహితులపైనా కేసు నమోదు చేశారు. అలాగే.. రక్షిత్‌పై మోటార్ వెహికిల్స్ యాక్ట్‌లోని సెక్షన్ 185 ప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఇప్పటికే రక్షిత్ వడోదరా సెంట్రల్ జైల్‌లో ఉన్నాడు. అతని స్నేహితుడిని తాజాగా అరెస్ట్ చేయగా.. మరో నిందితుడు పరారీలో ఉన్నాని, అతని కోసం గాలింపు చేపట్టామని పోలీసులు వెల్లడించారు.

# 80 వేల సంఘాలకు రూ.8 వేల ఋణాలు

-మొదటిపేజీ తరువాయి

"నివాసం యాప్", సంఘాలలోని లోను సాధుపాయం కొరకు లోన్ ఛార్జ్ క్రియేషన్ మెకానిజం యాప్‌లను ప్రారంభించారు. ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి సమక్షంలో అసంఘటిత రంగాల కార్మికుల కోసం ఏర్పాటు చేయబడిన ఈ %-% శ్రమ్ పథకంతో అనుసంధానం చేస్తూ వారికి ఆర్థిక భద్రత కల్పించేందుకు గాను మెప్మా , కార్మిక శాఖ మధ్య అవగాహన ఒప్పందం చేసుకున్నారు. మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్ భరత్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ యాక్షన్ ప్లాన్ ప్రారంభించడం జరిగింది. మెప్మా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ చేపట్టనున్న విన్నూత కార్యక్రమాలు ఈ%-%కామర్స్ ప్రమోషన్ పాలసీ, ఉక్క వర్టికల్, డిజిటల్ ఇనిషియేటివ్స్, పరిపాలనా సంస్కరణలు %-% ఆర్థిక విషయాలు, ఇఅ%-%ఐఅ వర్టికల్, ప్రత్యేక ప్రాజెక్టులు %-% సామాజిక మౌలిక సదుపాయాలు పై ప్రెజెంటేషన్స్ ఇవ్వడం జరిగింది.

**ఈ ఏడాది కార్యాచరణ ఇలా..**

%-%రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంతాలలో 30,000 మంది మహిళా పారిశ్రామిక వేత్తలుగా అభివద్ధి చేయాలి. అందులో అంతకుముందు నుంచే వ్యాపారం చేస్తున్న 10 వేల మంది మహిళలకు మరింత శిక్షణ ఇప్పించి అత్యుత్తమ వ్యాపారవేత్తలుగా మరియు 20 వేల మంది మహిళలను కొత్త వ్యాపార వేత్తలుగా అభివద్ధి చేయాలి.

%-% కనీసం 80,000 సంఘాలకు సుమారు రూ.8,000 కోట్ల ఋణాలను బ్యాంకు లింకేజి ద్వారా పట్టణ పేద కుటుంబాలకు అందించాలి.

%-% స్వయం ఉపాధి పథకం (గ్రూప్) కార్యక్రమం ద్వారా 100 మందికి రూ.5 కోట్లు, స్వయం ఉపాధి పథకం(ఇండివిడ్యువల్) కార్యక్రమం ద్వారా 8000 మందికి




రూ.80 కోట్లు మరియు స్త్రీ నిధి పథకం ద్వారా రూ.103 కోట్లు అందించాలి.

%-% కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల ద్వారా లక్ష మందికి లబ్దినందించాలి.

%-% పి ఏం స్వానిధి ద్వారా 1 లక్ష మందికి లోన్ ఇవ్వబడుతుంది.

%-% స్వయం సహాయ సంఘ మహిళల 20000 ఉత్పత్తులను ఛ%-%కామర్స్ లో అన్బోర్డ్ చేసి ఈ సంవత్సరమునకు రూ.10.00 కోట్ల విలువ గల విక్రయాలు జరపాలని నిర్దేశించడమైనది. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ ప్రభుత్వ కార్యదర్శి ఎం.వి. శేషగిరి బాబు, మిషన్ డైరెక్టర్ మెప్మా ఎన్. తేజ్ భరత్, జాయింట్ డైరెక్టర్ ఐ మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రసాద్ సీడ్స్.. లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణానికి సహాయం

-మొదటిపేజీ తరువాయి

రైతులు సాగునీటి ఎద్దడిని ఎదుర్కోవడం ప్రముఖ విత్తన తయారీ సంస్థ 'ప్రసాద్ సీడ్స్' యాజమాన్యాన్ని కదిలించింది. సమస్య పరిష్కారం కోసం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మించేందుకు ప్రభుత్వంతో భాగస్వాములు అవుతామని ఈ మేరకు ప్రసాద్ సీడ్స్ చైర్మన్ కారుమంచి ప్రసాద్ ముఖ్యమంత్రిని కలిసి వివరించారు. కొమ్మమూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం నిర్మాణానికి రూ.10 కోట్లు వితరణ ఇస్తామని చెప్పారు. తద్వారా తమ సొంతూరు కాకుమాను గ్రామంతో పాటు ఆ చుట్టుపక్కల గ్రామాల్లో సాగు నీటి సమస్య పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కారుమంచి ప్రసాద్ సూచించిన విధంగా కొమ్మమూరు ప్రాంతంలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు డీపీఆర్ సిద్ధం చేసి, త్వరగా అనుమతులు ఇవ్వాలని జలవనరుల శాఖ అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రసాద్ అందించే ఆర్థిక సాయం ద్వారా లిఫ్ట్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. సొంత గ్రామంలో రైతులకు మేలు చేసేందుకు పెద్దమనసుతో ప్రసాద్ ముందుకు రావడాన్ని ముఖ్యమంత్రి అభినందించారు. తాను ఏ ఆలోచనతో అయితే పి4 విధానాన్ని ప్రకటించానో.... దాన్ని అర్థం చేసుకుని వివిధ వర్గాల ప్రజలు ముందుకు రావడం తనకు ఎంతో సంతప్తిని ఇస్తోందని సిఎం అభిప్రాయ పడ్డారు.

**కొమ్మమూరు లిఫ్ట్ ఇలా..**



43 కి.మీ పొడవున్న కొమ్మమూరు కాలువలో చివరి 10 కి.మీ. మేర భూములకు ఎన్నాళ్లగానో సాగునీరు సరిగ్గా అందడం లేదు. ఈ సమస్య పరిష్కారానికి కాకమాను దగ్గర కొమ్మమూరు కాలువపై లిఫ్ట్ ను నిర్మించాల్సి ఉంది. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సాకారమైతే కాకమాను, బీకే పాలెం, అప్పాపురం, గరికపాడు, కొండపాతూరు గ్రామాల్లోని సుమారు 5,315 ఎకరాలకు పుష్కళంగా నీరు అందుతుంది. అలాగే కాకమాను మండలంలో ప్రజలకు తాగునీటి సమస్య తీరుతుంది. లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నుంచి 10 కి.మీ. పొడవునా చివరి ఆయకట్టు వరకు 100 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా 100 అడుగుల వెడల్పుతో కాలువ అభివద్ధి చేయాల్సి ఉంటుంది. వ్యక్తిగతంగా ఈ ప్రాజెక్టుకు సాయం చేసేందుకు ప్రసాద్ ముందుకు రావడంతో ప్రభుత్వం కూడా అవసరమైన నిధులు వెచ్చించి పనులు పూర్తి చేయనుంది.

# జగన్‌ను చుట్టేస్తున్న కేసులు

**విజయవాడ :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు గతంలో జరిగిన హత్య కేసులు మెడకు చుట్టుకునేలా ఉన్నాయి. ఒకవైపు పరిటాల సునీత తన భర్త పరిటాల రవి హత్యకు కారణం జగన్ అని ఆరోపించడం సంచలనం కలిగించింది. రెండు దశాబ్దాల క్రితం జరిగిన హత్య కేసులో జగన్ ప్రమేయం ఉందని ఆమె చెబుతూ హంతకులకు జగన్ ప్రోద్బలం ఉందని పరిటాల సునీత తెలిపారు. జగన్ సహకారంతోనే తన భర్త పరిటాల రవి హత్య జరిగిందన్న ఆరోపణలతో ఫ్యాన్ పార్టీ కొంత ఉక్కపోతకు గురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. పరిటాల రవి 2005లో హత్యకు గురయితే దాదాపు రెండు దశాబ్దాల తర్వాత అంటే 2025 లో పరిటాల సునీత జగన్ ప్రమేయం ఉందని ఆరోపించడం ఏంటని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు.. పరిటాల రవి హత్య జరిగిన సమయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన ఈ హత్యపై నాడు సీబీఐ విచారణకు కూడా ఆదేశించడానికి సిద్ధమయ్యారని వైసీపీ నేతలు వాదిస్తున్నారు. హత్యపై తర్వాత అనేక ప్రభుత్వాలు మారాయని, వారు విచారణ జరిపినా అసలు నిజం వెలుగు చూసి ఉండేదని చెబుతున్నారు. కానీ రెండు దశాబ్దాల తర్వాత ఇలాంటి ఆరోపణలు చేయడం కేవలం రాజకీయ ప్రేరేపితమైనవని కొట్టిపారేస్తున్నారు. అయితే సునీత చేసిన వ్యాఖ్యలు కొంత జగన్ తోపాటు పార్టీని కూడా ఇబ్బందిపెట్టేవే. ఇప్పటికీ పరిటాలకు వీరాభిమానులున్నారు. ముఖ్యంగా రాయలసీమలో రవి ప్రభావం అనేక నియోజకవర్గాల్లో ప్రభావం చూపే అవకాశముంది. మరోవైపు వైఎస్ వివేకానందరెడ్డి హత్య పై కూడా స్వయంగా సోదరి వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. జగన్ పేరు ప్రస్తావించకపోయినప్పటికీ అవినాష్ రెడ్డిని దోషిగా చూపుతూ ఆమె ఇచ్చిన ప్రకటనలు పార్టీకి ఇబ్బంది కలిగించేలా కనిపిస్తున్నాయి. వైఎస్ వివేకా మర్డర్ జరిగి కూడా ఆరేళ్లుదాటిపోయింది. సీబీఐ విచారణ కూడా చేపట్టింది. అయినా ఇంత వరకూ హత్యకు జరిగిన కారణాలను ఎవరూ గుర్తించలేకపోయారు. ఈ కేసులో కొందరు నిందితులు అరెస్టయినప్పటికీ, అన్నీ వేళ్లూ జగన్ నివాసం వైపు చూపుతున్నాయి. అవినాష్ రెడ్డిని జగన్



రక్షించడం వల్లనే కేసుల నుంచి తప్పించుకోగలిగారని వైఎస్ షర్మిల పరోక్షంగా విమర్శలను ఎక్కుపెట్టడం చర్చనీయాంశమైంది. అవినాష్ రెడ్డి కారణంగా సునీతకు ఆమె పిల్లల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని తెలిపారు. సాక్షులు ఒక్కొక్కరుగా చనిపోవడంతో పాటు దర్యాప్తు అధికారులను కూడా బెదిరించడం అవినాష్ రెడ్డి కే చెల్లుతుందని, అయినా అవినాష్ రెడ్డి బెయిల్ పై బయట తిరుగుతున్నారని వైఎస్ షర్మిల అంటున్నారు. పేరుకు అవినాష్ రెడ్డి పేరును ప్రస్తావించినా పరోక్షంగా జగన్ పేరును పరోక్షంగా ప్రస్తావిస్తూ వివేకా హత్య కేసులో జగన్ ను ప్రజల ముందు దోషిగా పెట్టే ప్రయత్నం షర్మిల చేస్తుందని ఇట్టే అనుకోవాలి. ఇప్పుడు ఈ రెండు హత్య కేసులు జగన్ ను చుట్టుముట్టాయని చెప్పాలి. వేర్వేరు హత్య కేసులయినా జగన్ కు రాజకీయంగా కొంత ఇబ్బందికరమైన వాతావరణం అనే చెప్పాలి.

**షర్మిల తీవ్ర విమర్శలు**

వైఎస్ జగన్ పై సోదరి షర్మిల తీవ్ర ఆరోపణలు చేశారు. సరస్వతి పవర్ షేర్ల అవగాహన ఒప్పందంపై స్వయంగా సంతకం చేసిన జగన్ ఇప్పటి వరకూ ఆస్తి ఇవ్వలేదని అన్నారు. తల్లి విజయమ్మకు సరస్వతి పవర్ షేర్లను గిఫ్ట్ డీడ్ కింద ఇచ్చారని, ఇన్చిన షేర్లు మళ్లీ తనకే కావాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించి జగన్ తల్లిని కూడా మోసం చేశారని మండిపడ్డారు. స్వయంగా తల్లిని మోసం చేసిన కొడుకుగా జగన్ చరిత్రలో నిలిచిపోతారన్న షర్మిల తల్లిపై కేసు వేసిన కుమారుడిగా, మేనల్లుడు, మేనకోడలి ఆస్తులు కాజేసిన మామగా ఆయన హిస్టరీలో మిగిలిపోతారని అన్నారు. జగన్ కు ఎంత మేరకు విశ్వసనీయత ఉందో తెలుసుకోవాలని వైసీపీ నేతలకు షర్మిల కోరారు. జగన్ నమ్మదగిన నేత కాదని షర్మిల పేర్కొన్నారు.

## ఆస్తులపై అందుకే షర్మిల దుష్ప్రచారం'

-మొదటిపేజీ తరువాయి

ఆస్తులు దర్యాప్తు సంస్థల నియంత్రణ లో ఉన్నాయి. ఆ ఆస్తులు ఇవ్వలేదంటూ వైఎస్ షర్మిల దుష్ప్రచారం చేస్తున్నారు. జగన్ - షర్మిల మధ్య కుదిరిన ఒప్పందం క్లియర్‌గా ఉంది. ఈనాడు ద్వారా కావాలనే జగన్‌పై దుష్ప్రచారం చేస్తున్నారు. టీడీపీ గ్రాఫ్ రోజురోజుకూ తగ్గుతోంది. ప్రజలను డైవర్ట్ చేసేందుకే ఆమెను తెరపైకి తీసుకొచ్చారు. చంద్రబాబుకు మేలు చేసేందుకే షర్మిల అలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారు అని సతీష్ రెడ్డి అన్నారు.

**టీడీపీ నేతల డైరెక్షన్‌లోనే పోలీసులు**

టీడీపీ నేతల డైరెక్షన్ లోనే పోలీసులు పనిచేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. ఎస్పీ ఆదేశాల కన్నా టీడీపీ ఎమ్మెల్యే మాటకే సీఐలు, ఎస్సైలు ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు. పోలీస్ వ్యవస్థను కూటమి ప్రభుత్వం నిర్వర్యం చేసిందని ఆయన ధ్వజమెత్తారు.

**లింగమయ్య హత్యను ఖండిస్తున్నాం**

వైఎస్సార్ సీపీ నేత కురబ లింగమయ్య దారుణ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు మాజీ మంత్రి శంకర్ నారాయణ. కురబ లింగమయ్య హత్యకు టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత తగిన మూల్యం చెల్లించోకతప్పదన్నారు. టీడీపీ హింసా రాజకీయాలపై ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటాలు చేస్తామన్నారు శంకర్ నారాయణ.

పక్క డాక్యుమెంట్స్ ఉన్నాయి చూపించాలా.. షర్మిల ఆరోపణలపై సతీష్ రెడ్డి కౌంటర్..

పరిటాల సునీతవి హింసా రాజకీయాలు

రాప్తాడు నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత హింసా రాజకీయాలు తీవ్రమవుతున్నాయన్నారు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి. ఎంపీపీ ఎన్నికల్లో బలం లేదంటూనే హింసకు పాల్పడ్డారని విమర్శించారు తోపుదుర్తి. ఈనెల 8వ తేదీన వైఎస్ జగన్ పాపిరెడ్డిపల్లిలో పర్యటిస్తారన్నారని, జగన్ పర్యటనను విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. హత్యకు గురైన వైఎస్సార్ సీపీ నేత కురుబ లింగమయ్య కుటుంబాన్ని వైఎస్ జగన్ పరామర్శిస్తారని ఈ సందర్భంగా తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. రాప్తాడు నియోజకవర్గంలో పోలీసుల నిర్లక్ష్యం వల్లే లింగమయ్య హత్య జరిగిందని,. టీడీపీ ఎ?మ్మెల్యే పరిటాల సునీత రాజకీయ హత్యలను ప్రేరిపిస్తున్నారని ధ్వజమెత్తారు. టీడీపీ గూండాల ఆగడాలపై నిరంతర పోరాటం చేస్తామన్నారు తోపుదుర్తి

## వైసీపీకి కొత్త కష్టాలు

-మొదటిపేజీ తరువాయి

పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపితోఎటువంటి శత్రుత్వం పెంచుకోలేదు. 2014లో టిడిపి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ విజయం సాధించింది. అయితే ఏపీలో మాత్రమే టిడిపిని వ్యతిరేకించింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిని పల్లెత్తు మాట అనలేదు. పైగా స్నేహాన్ని కొనసాగించింది. నాడు ప్రత్యక్షంగా తెలుగుదేశం పార్టీతో పొత్తు కొనసాగించింది బిజెపి. కానీ తెర వెనుక అదే స్నేహం వైసిపి తో సైతం కొనసాగించిందన్న విమర్శ ఉంది. అప్పట్లో అందుకే చంద్రబాబు ఎన్డీఏ నుంచి బయటకు వెళ్లిపోయారు. ఇలా టిడిపి బయటకు వెళ్లిందో లేదో బిజెపితో బాహటంగానే స్నేహం చేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఆ పార్టీ బిజెపికి మిత్రపక్షంగానే కొనసాగింది. అయితే ఎక్కడ అధికారికంగా జరగలేదు. దానికి కారణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ముస్లిం మైనారిటీల మద్దతు ఉంది. బిజెపితో బహిరంగంగా వ్యవహరిస్తే ముస్లిం మైనారిటీలు దూరం కావడం ఖాయం. దానికి భయపడే మొన్నటి ఎన్నికల్లో బిజెపి పొత్తు ప్రతిపాదనను కూడా జగన్మోహన్ రెడ్డి తిరస్కరించారు. అటు బిజెపి సైతం చివరి వరకు వేచి చూసింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒప్పుకోకపోవడంతోనే తెలుగుదేశంతో జతకట్టేందుకు సిద్ధపడింది. అయితే గత ఐదేళ్లలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అన్ని విధాల స్వేచ్ఛ ఇచ్చింది బిజెపి. కానీ అటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈరోజు బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేయడం మాత్రం ఆలోచించాల్సిన విషయమే.ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన తరువాత లోక్సభ స్పీకర్ ఎన్నిక విషయంలో బిజెపి అడగకముందే మద్దతు ప్రకటించింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. చాలా రకాల బిల్లుల ఆమోదానికి మద్దతు ఇచ్చింది కూడా. మొన్నటికి మొన్న డి లిమిటేషన్ విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగిందని స్టాలిన్ నేతృత్వంలో ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఆ సమావేశానికి హాజరైతే బిజెపికి వ్యతిరేక ముద్ర పడుతుందని భావించిన జగన్మోహన్ రెడ్డి అటువైపు చూడలేదు. మద్యేమార్గంగా కేంద్రానికి లేఖ రాసి ఊరుకున్నారు. కానీ అటువంటి జగన్మోహన్ రెడ్డి పార్టీ ఎంపీలకు విప్ జారీచేసి మరి వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయించడం అంటే చిన్న విషయం కాదు. దీనిపై బిజెపి అగ్రనేతలు ఆగ్రహంగా ఉన్నట్లు సమాచారం. ఇకనుంచి జగన్మోహన్ రెడ్డి విషయంలో ఉదాసీనంగా వ్యవహరించకూడదని ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

స్టీల్ ప్లాంట్ నుంచి 3,823 ఉద్యోగులు తొలగింపు

# సమ్మెకు సిద్ధమౌతున్న కార్మిక సంఘాలు

**విశాఖపట్టణం :** వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో కాంట్రాక్ట్ ఉద్యోగుల తొలగింపు విషయంలో యాజమాన్యం వెనక్కి తగ్గడం లేదు. దశలవారీగా తొలగిస్తున్నారు. ఇప్పటి వరకు రెండు దశల్లో 2,603 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించారు. ఇప్పటకే 1,223 మంది పర్మినెంట్ ఉద్యోగులు వీఆర్ఎస్ తీసుకున్నారు.రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక ప్రభుత్వ రంగ సంస్థ వైజాగ్ స్టీల్‌ప్లాంట్ (రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ -ఆర్ఐఎన్ఎల్) ప్రైవేటీకరణ పనులు చకచక జరుగుతున్నాయి. ఒకపక్క అధికార టీడీపీ నేతలు ప్రైవేటీకరణ కాదని చెబుతున్నారు. కానీ మరోవైపు వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో చోటు చేసుకున్న పరిణామాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అనుకూల విధానాలు అమలు జరుగుతున్నాయి. పెద్ద ఎత్తున కాంట్రాక్ట్ ఉద్యోగుల తొలగింపు జరుగుతోంది. పర్మినెంట్ ఉద్యోగులను వీఆర్ఎస్ ద్వారా ఇంటికి పంపించే చర్యలు చేపడుతున్నారు.వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో మూడు నెలలకు 1,400 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించాలని, అలా ఏడాదికి 5,600 మంది ఉద్యోగులను తొలగించాలని స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగానే గతంలో 1,100 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించగా, తాజాగా మరో 1,503 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను ఇంటికి పంపారు. మరో 440 మంది కాంట్రాక్ట్ కార్మికులను రెన్యూవల్ చేయకుండా బయట ఉంచారు. వారిని విధుల్లోకి తీసుకోవాలని రీజినల్ లేబర్ కమిషనర్ వద్ద చర్చలు కొనసాగుతున్నాయి.ఉక్కు మంత్రిత్వ శాఖ నుంచి యాజమాన్యంపై రోజు రోజుకు పెరుగుతున్న ఒత్తిడి కారణంగా.. ప్రతిరోజూ వందల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగిస్తున్నారు. మొదటిలో మెడికల్ ఫిట్‌నెస్ లేనివారిని, 55 ఏళ్ల పైబడినవారిని తొలగించాలని యాజమాన్యం నిర్ణయించింది. అందుకు సంబంధించిన జాబితాను విడుదల చేసింది. స్టీల్‌ప్లాంట్‌లో దాదాపు 15,000 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు, దాదాపు 10,000 మంది పర్మినెంట్ ఉద్యోగులు ఉన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో ఇప్పటి వరకు 2,603 మందిని తొలగించారు. పర్మినెంట్ ఉద్యోగుల్లో 1,223 మంది వీఆర్ఎస్ తీసుకున్నారు.ఇలా దశలవారీగా కాంట్రాక్ట్ ఉద్యోగులు, పర్మినెంట్ ఉద్యోగులు సంఖ్యను తగ్గిస్తున్నారు. ఉద్యోగుల సంఖ్య తగ్గుదల స్టీల్ ఉత్పత్తిపై ప్రభావం చూపుతుందని, ఇప్పటికే సెయిల్‌తో పోల్చితే వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగులు తక్కువగా ఉన్నారని ఉద్యోగ, కార్మిక సంఘాల నేతలు పేర్కొంటున్నారు. ఇప్పుడు ఉద్యోగులను తగ్గించడంతో మరింత నష్టం వాటిల్లుతుందని అన్నారు.వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో సమ్మె సైరన్ మోగింది. ఈనెల 16 నుంచి కాంట్రాక్ట్ ఉద్యోగులు నిరవధిక సమ్మెకు దిగుతున్నారు. మొత్తం 15,000 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు సమ్మెకు వెళ్లనున్నట్లు అఖిలపక్ష కార్మిక సంఘాల జేఏసీ నిర్ణయం తీసుకుంది. స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం దిగొచ్చే వరకు సమ్మె చేపట్టాలని నిర్ణయించింది. సమ్మెకు ముందుగా శనివారం కూర్మన్నపాలెంలో భారీ రాస్తారోకో చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈనెల 7న రీజనల్ లేబర్ కమిషనర్‌తో మరోసారి చర్చలు జరపాలని నిర్ణయించింది. అలాగే ఎంపీ, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. అనంతరం సమ్మెలోకి కాంట్రాక్ట్ ఉద్యోగులు వెళ్లనున్నారు

# సంపాదకీయం

## మెగా ఫుడ్ పార్కులతో ఆహార వృథాకు చెక్

భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థ. పెరుగుతున్న పునర్వినియోగపరచలేని ఆదాయం ప్రపంచంలోనే అతిపెద్ద వినియోగదా రుల మార్కెట్ వృద్ధికి ఆజ్యంపోసింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార ఉత్పత్తిదారులలో భారతదేశం ఒకటి. ప్రపంచంలో భారతదేశం పాలఉత్పత్తిలో మొదటి స్థానం లో, పండ్లు, కూరగాయలు, చేపల ఉత్పత్తిలో రెండో అతిపెద్ద ఉత్పత్తిదారుగా ఉంది. ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమకు ముడిపదార్థాల వనరులు దేశంలో సమృద్ధిగా ఉన్నాయి. అయినప్పటికీ, ప్రాసెసింగ్ సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు సాంకేతికత లేకపోవడంవల్ల దేశంలో సహజ ఉత్పత్తులు 2-5% కంటే తక్కువ ప్రాసెస్ చేయబడుతున్నాయి. సరైన ప్రాసెసింగ్ విధానంలేనప్పుడు వ్యవసాయ ఉత్పత్తులు దాదాపు 25-30 శాతం వృథా అవుతుందని అంచనా వేయబడింది. దేశంలో పాడైపోయే ఉత్పత్తులలో 7% మాత్రమే ప్రాసెస్ చేయబడుతున్నాయి, యుఎస్‌లో 65%ం, ఫిలిప్పీన్స్ 78%, చైనా 23% వంటి దేశాలతో పోలిస్తే చాలా తక్కువ. ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమ సామర్థ్యాన్ని మెరుగుపరచాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గ్రహించాలి. ప్రభుత్వం ఈ రంగం వృద్ధిని ప్రోత్సహించడానికి అనేక కార్యక్రమాలు చెప్పటాల్సిన అవసరం ఉంది. దీనిని అధిగమించడానికి, ఆహార ప్రాసెసింగ్ రంగాన్ని అభివృద్ధి చేయడం అవసరం. ఎందుకంటే పాడైపోయే వ్యవసాయ ఉత్పత్తుల జీవితకాలం పెంచడం, విలువ జోడింపు ప్రోత్సహించడం భవిష్యత్తులో వ్యవసాయ రంగాన్ని సజీవంగా ఉంచుతుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని భారత ప్రభుత్వం 2008 సంవత్సరంలో ఆహార ప్రాసెసింగ్ మంత్రిత్వ శాఖ ద్వారా మెగా ఫుడ్ పార్క్ పథకాన్ని అమలు చేసింది. అది రైతులు, ప్రాసెసర్లు రిటైలర్లను ఒకచోట చేర్చి వ్యవసాయ ఉత్పత్తిని మార్కెట్‌కు అనుసంధానించడానికి ఒక యంత్రాంగాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా వృథాను తగ్గించడం, గ్రామీణ రంగం లో రైతుల ఆదాయాన్ని పెంచడం ఉపాధి అవకాశాలను సృష్టించడం. ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల అభివృద్ధి చేయడానికి క్లస్టర్ విధానంపై ఆధారపడి ఉంటుంది. మెగా ఫుడ్ పార్క్ అంటే పొలం నుంచి మార్కెట్ వరకు విలువ గొలుసు వెంట ఆహార ప్రాసెసింగ్ కోసం ఆధునిక మౌలిక సదుపాయాలను అందించడం. మెగా ఫుడ్ పార్క్‌లు క్లస్టర్ ఆధారిత విధానం ద్వారా పొలంనుంచి మార్కెట్ వరకు విలువ గొలుసు వెంట ఆహార ప్రాసెసింగ్‌కోసం ఆధునిక మౌలిక సదుపాయాలను సృష్టిస్తాయి. సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్‌లో సాధారణ సౌకర్యాలు ఎనేబుల్ మౌలిక సదుపాయాలు సృష్టించబడతాయి. ప్రాథమిక ప్రాసెసింగ్ నిల్వ కోసం సౌకర్యాలు పొలం దగ్గర ప్రాథమిక ప్రాసెసింగ్ కేంద్రాలు, సేకరణ కేంద్రాలు రూపంలో సృష్టించబడతాయి. ఈ పథకం కింద, భారత ప్రభుత్వం ప్రతి మెగాఫుడ్ పార్క్ ప్రాజెక్టుకు రూ.50 కోట్ల వరకు ఆర్థిక సహాయం అందిస్తుంది. సేకరణ కేంద్రాలు వ్యక్తిగత రైతులు, రైతు సంఘాలు స్వయం సహాయక బృందాల నుండి ఉత్పత్తులను సమీకరించే కేంద్రాలుగా పనిచేస్తాయి. అవి ముడి పదార్థాలను ప్రాథమిక ప్రాసెసింగ్ కేంద్రాలకు అందిస్తాయి. సేకరణ కేంద్రాలు స్థానిక వ్యవస్థాపకులు నిర్వహిస్తారు. ఇవి 10 కిలోమీటర్ల వ్యాసార్థంలో ఉన్న ప్రక్కనే ఉన్న ప్రాంతాలకు వ్యవసాయ స్థాయి సమీకరణ కేంద్రాలుగా పనిచేస్తాయి. ఇసిసిలు గ్రామీణ వాణిజ్య కేంద్రాలుగా ఉద్భవించి, ఆ ప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహిస్తాయి. ప్రాథమిక ప్రాసెసింగ్ కేంద్రాలు పిసిసిలు ప్రాథమిక నిర్వహణ కేంద్రాలను కలిగి ఉంటాయి. ఇవి సిపిసిలో మరింత ప్రాసెస్ చేయడానికి ముడి పదార్థాలను ఉపయోగిస్తాయి. పిపిసి సమీపంలో అనేక సిసిలకు సేవలు అందిస్తుంది. కొన్ని పిపిసిలు పల్పింగ్, జ్యూసింగ్ మొదలైన వాటితో సహా ఇంటి లోపల సౌకర్యాలను కలిగి ఉంటాయి. సాధ్యమైనంత తక్కువ సమయంలో సిపిసికి పదార్థాన్ని రవాణా చేయడానికి రిఫ్రిజిరేటర్ వ్యాన్లు, ట్రక్కులు వంటి సౌకర్యాలను కలిగి ఉంటాయి. సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్ సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఒక పారిశ్రామిక పార్క్, వివిధ వ్యాపార సంస్థల యాజమాన్యంలోని అనేక ప్రాసెసింగ్ యూనిట్లను కలిగి ఉంది. ఇక్కడ, అభివృద్ధి చెందిన భూమిని పెద్ద, మధ్య తరహా యూనిట్లకు అందించబడుతుంది. కామన్ డిజైన్ ఫ్యాక్టరీ షెడ్లను చిన్నతరహా యూనిట్లకు అందిస్తారు. ఈ పార్క్ నీరు, విద్యుత్, మురుగునీటి శుద్ధి వంటి సాధారణ సౌకర్యాలను అందిస్తుంది. అంతేకాకుండా ప్రాథమిక ప్రాసెసింగ్ కేంద్రాలు, సేకరణ కేంద్రాల నెట్‌వర్క్ ద్వారా కోల్ స్టోరేజ్, వేర్ హౌసింగ్, లాజిస్టిక్స్, బ్యాక్‌వర్డ్ ఇంటిగ్రేషన్ వంటి ప్రత్యేక సౌకర్యాలను అందిస్తుంది. వ్యవసాయం భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక, 70%కంటే ఎక్కువ గ్రామీణ కుటుంబాలు తమ జీవనోపాధి కోసం వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాలపై ఆధారపడి ఉన్నాయి. ప్రస్తుత దృష్టాంతంలో జిడిపికి వ్యవసాయ రంగం సహకారం క్రమంగా తగ్గుతోంది. భారతదేశ వ్యవసాయ రంగంలో, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమను ఈ రంగం విస్తరణకు అవసరమైన వృద్ధికి ఇంజిన్‌గా చూస్తారు. వ్యవసాయ రంగం 4% వృద్ధి ప్రమాణాన్ని అధిగమించడానికి, దేశంలో పెరుగుతున్న జనాభా పెరుగుతున్న ఆహార డిమాండ్లను తీర్చడానికి ఆహార ప్రాసెసింగ్ రంగం రెండంకెల రేటుతో అభివృద్ధి చెందాలి. దేశంలో మొత్తం ఆహార ఉత్పత్తి రాబోయే దశాబ్దంలో రెట్టింపు అయ్యే అవకాశం ఉంది. అయినప్పటికీ ప్రస్తుతం అంతర్జాతీయ ఆహార వాణిజ్యంలో దేశం 1.5% కంటే తక్కువగా ఉంది. ప్రాసెసింగ్ సౌకర్యాలు లేకపోవడం అంటే దాదాపు యుఎస్ 10 బిలియన్ల విలువైన వ్యవసాయ ఉత్పత్తులలో 35 శాతం వృథా అవుతోంది. ఈ నేపథ్యంలోనే రైతులు, వ్యాపారుల మధ్య కీలకమైన సంబంధాన్ని అందించడానికి ఫుడ్ పార్కులు ఒక అవసరంగా మారాయి. దేశంలో ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమ ఒక బిలియన్ వినియోగదారుల దేశీయ మార్కెట్‌ను ఉపయోగించుకోలేదని అధ్యయనాలు చెబుతున్నాయి. అందువల్ల ప్రభుత్వ కొత్త వాణిజ్య విధానంలో ప్రాధాన్యతా రంగం హోదా పొందాల్సిన అవసరం ఉంది.

# ఆధునిక హైదరాబాద్ శిల్పి



మీర్ ఉస్మాన్ అలీఖాన్...భాగ్యనగరంలో విడదీయరాని బంధం, సంబంధం, అనుబంధం ఉన్న పాలకుడు. కొందరు ఆయనను ద్వేషించినా, మరి కొందరు ప్రేమించినా, ఆయన హైదరాబాద్ అభివృద్ధికి చేసిన కృషిని అందరూ అభినందించక తప్పదు. కొందరు ఆయన్ను సంకుచిత మనస్తత్వం గలిగిన, కొందరు మతతత్వం గలిగిన పాలకునిగా, మరికొందరు అతన్ని దుర్మార్గుడు అని భావించినా, ఆధునిక హైదరాబాద్ వాస్తుశిల్పిగా, నిర్మాతగా ఆయన జ్ఞాపకం ఉండక మానదు. ప్రణాళికా బద్ధమైన నగరాన్ని అభివృద్ధి చేయడంలో తన దృష్టిని అమోఘం. కృషి అనన్య సామాన్యం. హైదరాబాద్‌కు మౌలిక సదుపాయాలు కల్పించడంలో కట్టెదుట కనిపించే ఆయన పోషించిన పాత్రను ఎవ్వరూ కాదన లేని వాస్తవం. ఉస్మాన్ ఆలీ ఖాన్ (ఏప్రిల్ 6, 1886 – ఫిబ్రవరి 24, 1967) మహబూబ్ ఆలీ ఖాన్ రెండవ కుమారుడు. క్రీ.శ. 1911లో నిజాం మరణించడంతో ఏడవ అసఫ్ జా బిరుదుతో నైజాం పదవిని అలంకరించాడు. ఈయనే అసఫ్ జాహీ పాలకులలో చివరివాడు. పూర్తి పేరు " ఫతే జంగ్ నవాబ్ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ అసఫ్ ఝా. టైమ్ పత్రిక 1937 సంవత్సరం నిజాంను ప్రపంచంలోని అత్యంత ధనవంతునిగా ప్రచురించింది. 1947 ఆగస్టు 15న భారత దేశం స్వాతంత్ర్యం పొందిన అనంతరం హైదరాబాదును స్వతంత్ర రాజ్యం చేయడానికి నిజాం ప్రయత్నించగా, నిజాంతో అనేక సంప్రదింపులు జరిపిన ప్రభుత్వం చివరకు సెప్టెంబరు 13, 1948న ఆపరేషన్ పోలో పేరుతో సైనిక చర్య జరిపి హైదరాబాదు సంస్థానాన్ని భారత దేశంలో విలీనం చేసింది. 1956లో జరిగిన భాషా ప్రయుక్త రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ వలన నిజాం రాజ ప్రముఖ్ పదవి కోల్పోయాడు. ఆయన 1967 సంవత్సర ఫిబ్రవరి 24 తేదీన మరణించాడు. జమిందార్లు, చిన్న గడీదారులు, దొరలు, తాబేదారులు, నిజాం నవాబుకు కప్పం చెలించే వారు కప్పం ద్వారా వచ్చిన ఆదాయంతో ఎన్నో కట్టడాలు నిజాం నవాబులు నిర్మించారు. అలా నిర్మించిన వాటిల్లో పేర్కొన తగినవి...చిరాన్ ప్యాలెస్... హైదరాబాదు లోని కాసు బ్రహ్మానంద రెడ్డి జాతీయ వనంలో 1940లో నిర్మించబడిన చిరాన్ ప్యాలెస్, 400 ఎకరాల్లో విస్తరించి ఉంది.

తెలంగాణ హైకోర్టు...1920, ఏప్రిల్ 20న తెలంగాణ హైకోర్టు ప్రారంభించ బడింది. రాజ్‌భవన్... సోమాజీగూడ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భవనం ఈ రాజ్‌భవన్. ఇది రాష్ట్ర గవర్నరు అధికారిక నివాసంగా ఉపయోగ పడుతుంది. ఆజా ఖానా ఎ జెహ్రా... మూసీ నది తీరంలో ఆజా ఖానా ఎ జెహ్రా అనే ప్రార్థన మందిరం ఉంది. నిజాం సాగర్, ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నిర్మించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం 1918 వ సంవత్సరంలో స్థాపించబడింది. ఇది భారతదేశంలో అతిపెద్ద విశ్వవిద్యాలయాలలో ఒకటిగ్. ప్రాథమిక విద్య తప్పనిసరి చేసింది, పేదలకు ఉచితంగా విద్య అందించారు. సిర్పూరు పేపరు మిల్స్, బోధన్ చక్కెర ఫాక్టరీ, అజంజాహీ నూలు మిల్లులు, చార్మినార్ సిగరెట్ ఫాక్టరీ మొదలైన కర్మాగారాలు నెలకొల్ప బడినవి. నిజాం స్టేట్ రైల్వే నెలకొల్ప బడింది. 1965 లో, నిజాం భారత్ చైనా యుద్ధం 1962 సమయంలో 5000 కిలోల బంగారంన్ని యుద్ధ నిధికి అందించాడు. నిజాం హిందువులు, ముస్లింలను తన రెండు కళ్ళుగా భావించి, అనేక దేవాలయాల పురోగతి కోసం అనేక సార్లు బంగారు, డబ్బుని విరాళంగా ఇచ్చాడు. నిజాం రాష్ట్ర రికార్డును పరిశీలిస్తే, మీర్ ఉస్మాన్ అలీఖాన్ 82,825 లను యడ్గిర్గుట్ట్ ఆలయానికి, 50,000 రూపాయల భద్రాచలం ఆలయం, 80 వేల రూపాయలకు తిరుపతి వెంకటేశ్వర ఆలయానికి దానం చేశాడని తెలుస్తున్నది. 1932 సంవత్సరంలో, భండార్కర్ ఓరియంటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (పూణే), హిందూ "మహాభారతం" సంకలనం మరియు ప్రచురణకు, అలాగే "నిజాం గెస్ట్ హౌస్" గా పిలువబడే అతిథికి 50,000 రూపాయలు అందించినట్లు పేర్కొన బడింది. మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ 1967 ఫిబ్రవరి 24 న కింగ్ కోఠి ప్యాలెస్లో మరణించాడు. నిజాం అంత్యక్రియల ఘట్టం భారత చరిత్రలోనే అతి పెద్దదిగా, 10 మిలియన్ ప్రజలు నిజాం ఊరేగింపులో పాల్గొన్నట్లు భావించ బడుతున్నది.

# డీఎన్ఏ నిర్మాణ ఆవిష్కర్త



జీవశాస్త్ర చరిత్రను శాశ్వతంగా మార్చిన శాస్త్రవేత్తల్లో ముందు వరుసలో నిలిచేవాడు జేమ్స్ డేవీ వాట్సన్. డీఎన్ఏ నిర్మాణాన్ని ఆవిష్కరించి, జన్యు శాస్త్రంలో నవ చైతన్యానికి బాట వేసిన ఆయన శాస్త్రీయ దృష్టి, అధ్యయన నిబద్ధత, పరిశోధనలలో చూపిన మేధా ప్రతిభ శాస్త్ర లోకాన్ని ఆశ్చర్య చకిత మయ్యేలా చేశాయి. జేమ్స్ డేవీ వాట్సన్ 1928 ఏప్రిల్ 6న అమెరికాలోని ఇల్లినాయ్ రాష్ట్రం, షికాగో నగరంలోని ఒక సంపన్న కుటుంబంలో జన్మించాడు. చిన్ననాటి నుంచే అసాధారణ మేధస్సుతో మెరిసిన అతను రేడియో క్విజ్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని బాల మేధావిగా గుర్తింపు పొందాడు. కేవలం 15 ఏళ్ల వయస్సులోనే షికాగో విశ్వ విద్యాలయంలో ప్రవేశించి జంతు శాస్త్రంలో పట్టభద్రుడు అయ్యాడు. అనంతరం శాస్త్రవేత్త ఎర్విన్ శ్రోడింజర్ రాసిన ఔష్ఘ్ అం ాఱటవ అనే పుస్తకాన్ని చదివిన తరువాత అతనిలో జన్యుశాస్త్రంపై ఆకర్షణ పెరిగింది. ఫలితంగా ఇండియానా విశ్వ విద్యాలయంలో చేరి, కేవలం 22 ఏళ్లకే జీవశాస్త్రంలో డాక్టరేట్‌ను పొందాడు. 1951లో వాట్సన్ బ్రిటన్‌లోని కేంబ్రిడ్జ్ విశ్వ విద్యాలయంలో ఉన్న కావెండిష్ లాబొరేటరీలో పరిశోధకుడిగా చేరాడు. అక్కడ బ్రిటిష్ శాస్త్రవేత్త ఫ్రాన్సిస్ క్రిక్‌ను కలుసుకుని, ఇద్దరూ కలసి జీవకణాల్లోని గూఢ రహస్యాన్ని వీడేందుకు కృషి ప్రారంభించారు – అదే డీఎన్ఏ నిర్మాణాన్ని గుర్తించడమే. 1953లో వీరిద్దరూ డీఎన్ఏ అణువు నిర్మాణాన్ని ఎ డబుల్ హెలిక్స్ నమూనాగా ప్రతిపాదించారు. ఇది ఒక మెలి తిరిగిన నిచ్చెనను పోలి ఉంటుంది. ఈ నమూనా ద్వారా జీవ పదార్థంలో జన్యు సమాచారం ఎలా నిల్వ ఉంటుందో, ఎలా ప్రతిరూపించ బడుతుందో స్పష్టత వచ్చింది. ఈ ఆవిష్కరణ జీవశాస్త్రంలో ఓ మైలురాయిగా నిలిచింది. ఈ అద్భుత ఆవిష్కరణకు గుర్తింపుగా జేమ్స్ వాట్సన్, ఫ్రాన్సిస్ క్రిక్, మారిస్ విల్కిన్స్ 1962లో వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతిని పొందారు. రోసాలిండ్రాంక్లిన్ ఎక్స్-రే డేటా ఉపయోగించ బడినప్పటికీ, ఆమెను ఈ బహుమతికి అనర్హురాలిగా గుర్తించడం పెద్ద వివాదంగా మారింది. డీఎన్ఏ నిర్మాణం గుర్తించిన తర్వాత వాట్సన్ కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మరియు హార్వర్డ్ విశ్వ విద్యాలయంలో పనిచేశాడు. 1968లో ఆయన రచించిన ఎప్ట్రవ ణశీబఎశ్రీవ ఎవశ్రీఱఞ పుస్తకం శాస్త్రీయ రంగంలో సంచలనం రేపింది. డీ ఎన్ ఏ ఆవిష్కరణ వెనుక ఉన్న వ్యక్తిగత కథ, పోటీ, భావోద్వేగాలు ఈ పుస్తకంలో వ్యక్తమయ్యాయి. వాట్సన్ పరిశోధనలు ఆధునిక బయో టెక్నాలజీకి దారితీశాయి. జీన్ క్లోనింగ్, జీన్ బ్యాంకులు, జెనెటిక్ ఇంజినీరింగ్, నూతన ఔషధాల తయారీ, రోగ నిర్ధారణ పద్ధతులు వీటికి ఆయన కృషి పునాది వేసింది. ఆయన సారధ్యంలో క్యాన్సర్‌కు కారణమైన "ఆంకోజీన్" అనే జీన్‌ను గుర్తించడం అత్యంత కీలక ఘట్టం. 1968లో వాట్సన్ కోల్డ్ స్ప్రింగ్ హార్బర్ ల్యాబొరేటరీ డైరెక్టర్‌గా నియమితు డయ్యాడు. ఇది జెనెటిక్ పరిశోధనకు ప్రధాన కేంద్రంగా మారింది. 1988లో ఆయన "హ్యూమన్ జీనోమ్ ప్రాజెక్ట్" కి మొదటి డైరెక్టర్‌గా నియమితు డయ్యాడు. ఈ ప్రాజెక్ట్‌కి లక్ష్యం ఎ మానవ జన్యు క్రమాన్ని పూర్తిగా మ్యాప్ చేయడం. వాట్సన్ శాస్త్ర విజ్ఞానానికి పెద్ద కృషి చేసినప్పటికీ, కొన్ని వివాదాస్పద వ్యాఖ్యల వల్ల ఆయన పరువు నశించింది. జాతి, మేధస్సు, లింగ పరమైన అభిప్రాయాలు శాస్త్ర సమాజం నుండి తీవ్రంగా విమర్శలు పొందాయి. కొన్ని పదవులనూ ఆయన కోల్పోయారు. ఇవి అతని ఘనమైన శాస్త్ర కీర్తిపై కొంతమేర మచ్చలు మిగిల్చాయి. జేమ్స్ డేవీ వాట్సన్ – ఒక శాస్త్రవేత్త, ఆవిష్కర్త, రచయిత. డీఎన్ఏ నిర్మాణం ఆవిష్కరణ ద్వారా ప్రపంచం జీవ పదార్థం యొక్క మూల భూతమైన గమనాన్ని అర్థం చేసుకుంది. ఆయన కృషి వల్ల ఆధునిక జీవశాస్త్రానికి పునాది పడింది. అయితే వ్యక్తిగత అభిప్రాయాల వల్ల కొంతకాలంలో వివాదాలకు లోనైనా, శాస్త్రీయ ప్రపంచంలో ఆయన చేసిన రచనలు, పరిశోధనలు, ప్రేరణ యుగయుగాల వరకు నిలిచి పోతాయి.

# విశ్వశాంతి స్థాపనలో క్రీడలు



క్రీడలు శారీరక పటుత్వం కూర్చే క్రియలు. ఆటలు మానసిక ఉల్లాస లోగిళ్లు. క్రీడలు గెలుపోటములను పరిచయం చేసే క్రియలు. క్రీడా స్ఫూర్తిని నిలపగలిగే క్రీడలు ప్రతి ఒక్కరి జీవితంలో శిశు దశ నుంచే ప్రారంభం అవుతాయి. నేడు క్రీడారంగం ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ సమన్వయ సహకార అవగాహనకు నెలవులుగా విశేష కృషి చేస్తున్నాయి. క్రీడల్లో కుల మత వర్ణ వర్గ జాతి విభేదాలకు తావు ఉండదు. క్రీడామైదానాలు సమైక్యతకు ఊతం ఇస్తున్నాయి. క్రీడలతో సరిహద్దులు చెరపబడుతున్నాయి. క్రీడలు మానవజాతికి వినోద కేంద్రాలుగా సేవలు చేస్తున్నాయి. దేశాల మధ్య వారసులుగా క్రీడలు ఉపకరిస్తున్నాయి. సహనం, పట్టుదల, నైపుణ్యం, దేహదారుడ్యం, గౌరవం, కీర్తి ప్రతిష్టలు, శారీరక సమన్వయం, అభివృద్ధి, శాంతి, ఆశావహ దృక్పథం, క్రీడాస్ఫూర్తి నింపడం, శారీరక మానసిక ఆరోగ్యం లాంటి అనేక అంశాల్లో దోహదపడుతున్న క్రీడలు అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలను కల్పిస్తూనే ఉన్నాయి. క్రీడల్లో అన్ని వర్గాల ప్రజలకు, ముఖ్యంగా అణగారిన వర్గాలకు కూడా సమాన అవకాశాలు కల్పించడంతో పాటు దేశాభివృద్ధికి, విశ్వశాంతికి ఊతం ఇవ్వడానికి ఐరాస చొరవతో 2014 నుంచి ప్రతి ఏట 06 ఏప్రిల్ "అభివృద్ధి, శాంతి స్థాపనకు క్రీడల అంతర్జాతీయ దినం" పాటించడం ఆనవాయితీగా మారింది. ఆరోగ్యకర పౌర సమాజ స్థాపన సుసాధ్యం కావడంతో దేశాభివృద్ధికి మానవ శక్తియుక్తులు సదా ఉపయోగపడుతూనే ఉన్నాయి. అభివృద్ధి, శాంతి స్థాపన కోరుతూ క్రీడలను ప్రోత్సహించడం, క్రీడాకారులను గుర్తించడం, లింగ సమానత్వం సాధించడం, అందరికీ సమాన అవకాశాలు కల్పించడం, క్రీడల విలక్షణ అనువర్తనాలను అవగాహన పరచడానికి పాటిస్తున్న అభివృద్ధి, శాంతి స్థాపనకు క్రీడల అంతర్జాతీయ దినం-2025 ఇతివృత్తంగా "క్రీడా మైదానాలను సమతలం చేయడం: సామాజిక సమ్మిళిత క్రీడలు" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తూ ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు దోహదపడుతున్నాయి. అత్యంత చవకైన క్రీడల్లో నైపుణ్యం కలిగిన క్రీడాకారులను ఆకర్షణీయ ఆదాయ జీవితాలు, పేరు ప్రఖ్యాతులు, సమాజ గౌరవాలు, ఉద్యోగ ఉపాధులు ఆహ్వానిస్తున్నాయి. క్రీడాస్ఫూర్తి నిండిన మనసులు శాంతి మార్గాలను అనుసరిస్తారు. క్రీడలు విలసిల్లిన దేశాల్లో పేదరికం తగ్గుతూ శాంతియుత సహకార భావనలు చిగురిస్తాయి. క్రీడలతో మానవ హక్కుల పరిరక్షణ, ఆర్థిక ప్రగతి, సామాజిక ఉన్నతి, సమాజ ఐక్యత, వాతావరణ సానుకూల మార్పులు, సమగ్రాభివృద్ధి, మహిళా సాధికారత, సమ్మిళిత అభివృద్ధి తప్పనిసరిగా సుసాధ్యం అవుతాయని గమనించి ముందుకు సాగుదాం, క్రీడాకారులుగా లేదా క్రీడాభిమానులుగా అభివృద్ధి, శాంతి స్థాపనకు సహకరిద్దాం.

# బాబు జగ్జీవన్ రామ్ జీవితం సమాజంలోని వెనుకబడిన వర్గాల వారికి స్ఫూర్తిదాయకం

## జిల్లా ఎస్. పి వి.హర్షవర్ధన్ రాజు





**ఏప్రిల్ 5,(ప్రజా జ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుపతి జిల్లా ఎస్.పి వి హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలను ఎస్పీ క్యాంపు కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు గొప్ప సంఘసంస్కర్త, మానవతావాది, ఆదర్శప్రాయుడు, బాబూజీ గా భారత దేశంలో ప్రియమైన నాయకుడు మన బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఏకధాటిగా 30 సంవత్సరాల పాటు భారత ప్రభుత్వ కేబినెట్ మంత్రిగా పనిచేసిన ఘనత అయన సొంతమన్నారు. 1971 భారత పాకిస్తాన్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రి గా సమర్ధవంతంగా పనిచేసిన బాబు జగ్జీవన్ రామ్ భారత దేశానికి ఎంత గర్వకారణమని కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ పేరొందిన స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త అని బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుండి వచ్చారు అని చెప్పారు. భారత పార్లమెంట్ లో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా భారత ఉప ప్రధాని గా కూడా వ్యవహరించారు అని వివరించారు. ఒక సామాన్య పేద దళిత కుటుంబంలో జన్మించి, అంచెలంచెలుగా అత్యున్నత స్థానానికి చేరుకున్న వారు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని, దేశ స్వాతంత్ర్యం కోసం పాటుపడ్డారు అని ప్రజా నాయకుడిగా పేరు పొందారు అని తెలిపారు. సుదీర్ఘకాలం పాటు పార్లమెంట్ సభ్యులుగా ఉండి, ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు అని అన్నారు. ప్రజల చేత ఆప్యాయంగా బాబూజీ అని పిలిపించుకున్నారని జిల్లా ఎస్పి వి హర్షవర్ధన్ రాజు అన్నారు. అంతేకాకుండా వ్యవసాయ మంత్రిగా ఆయన హరిత విప్లవం మరియు భారత వ్యవసాయ రంగం ఆధునీకరణకు ఎంతో కృషి చేశారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్మడ్ రిజర్వుడ్ రిజల్ట్ శ్రీనివాస రావు, డిఎస్పీ హెూంగార్డ్స్ చిరంజీవి, ఆర్. ఐ రమణారెడ్డి, ఆర్. ఐ, క్యాంపు కార్యాలయం రమణ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి భక్తుడికి సీతారాముల కల్యాణం తలంబ్రాలు, అన్నప్రసాదాలు అందించేలా ఏర్పాట్లు





**ఏప్రిల్ 5,(ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి /ఒంటిమిట్ట** ఒంటిమిట్ట ఏకశిలానగరంలో ఏప్రిల్ 11న జరుగనున్న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి విచ్చేసే ప్రతి భక్తుడికి ముత్యపు తలంబ్రాలు, అన్నప్రసాదాలు అందించేలా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం తెలిపారు. ఒంటిమిట్టలోని టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో శనివారం సమీక్ష, సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, టిటిడి ఈవో జె శ్యామల రావు ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో అధికారులు పటిష్ట ప్రణాళికలు ఏర్పాటు చేసుకుని అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద ఉన్న 120 గ్యాలరీలలో ఉండే భక్తులతో పాటు, కల్యాణం వీక్షించేందుకు వచ్చిన భక్తులందరూ శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కల్యాణ వేదిక ప్రవేశ ప్రారంభంలో తలంబ్రాలు పంపిణీ కోసం 16 కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

శ్రీ సీతారాముల కల్యాణోత్సవం తిలకించేలా 15 ఎల్ ఈడీ స్క్రీన్ లు, ఆలయం , కల్యాణ వేదిక, తదితర ప్రాంతాల్లో విద్యుత్ కాంతులతో 38 దేవతామూర్తుల విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు సులువుగా గుర్తించేదెలా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విజిలెన్స్ శాఖ ఆధ్వర్యంలో 100 సిసి కెమెరాలు, 3 డ్రోన్ లు, 3 కంట్రోల్ రూమ్ లు, దాదాపు 2400 మంది భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు దాదాపు 3 లక్షల తాగునీరు బాటిల్స్, 250 మంది పారామెడికల్ సిబ్బంది, 35 మంది వైద్య నిపుణులు, 13 మెడికల్ టీంలు, 8 అంబులెన్స్ లు, అగ్నిమాపక సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

హెచ్ డి పీపీ - (18), దాస సాహిత్య ప్రాజెక్టు - (4,) అన్నమాచార్య ప్రాజెక్టు- (8) ఆధ్వర్యంలో మొత్తం 30 కళాబృందాలతో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మొదటిసారి కళాకృతులుతో సంక్షిప్త రామాయణాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు, కల్యాణ వేదిక, ఆలయం, పరిసర ప్రాంతాల్లో 12 టన్నుల సాంప్రదాయ పుష్పాలు, లక్ష కట్ ఫ్లవర్స్ తో పుష్పాలంకరణలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా రెవెన్యూ, పోలీసులు, టిటిడి అధికారులతో కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద ఏర్పాట్లను జేఈవో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జాన్ ఎర్విన్, టిటిడి సీఈ టి వి సత్యనారాయణ, ఎస్ ఈ ఎలక్ట్రికల్ వేంకటేశ్వర్లు, అన్నప్రసాదం ప్రత్యేక అధికారి కెఎల్ ఎన్ శాస్త్రి, రవాణా శాఖ జీఎం శేషారెడ్డి, డిప్యూటీ ఈవోలు నటేష్ బాబు, ప్రశాంతి, శ్రీ సెల్వం, శివప్రసాద్, ఎస్టేట్ అధికారి గుణ భూషణ్ రెడ్డి, డిపిపి కార్యదర్శి శ్రీరాం రఘునాథ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# భారత స్వాతంత్ర సమరయోధుడుబాబుజీ గా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ పేద బడుగు బలహీన వర్గాల కోసం పరితపించిన మహెూన్నతుడు

**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి**

బాబూజీగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ (5 ఏప్రిల్ 1908 – 6 జూలై 1986) బీహార్‌కు చెందిన భారత స్వాతంత్ర్య సమరయోధుడు మరియు నిరంతరం పేద,బడుగు, బలహీన వర్గాల కోసం పరితపించిన మహెూన్నతుడు, ఉన్నత వ్యక్తిత్వం కలిగిన రాజకీయ నాయకుడు: భారతీయ భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు పామిడి సాకే ఓబిలేసు ఏప్రిల్ 5 బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు బాబు జగ్జీవన్ రామ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1935లో సమానత్వం సాధించడానికి అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ స్థాపనలో ఆయన కీలక పాత్ర పోషించారు మరియు 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారు, ఆ తర్వాత ఆయన గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారు. 1946లో, ఆయన జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో, కార్మిక మంత్రిగా భారతదేశపు మొదటి మంత్రివర్గంలో అతి పిన్న వయస్కుడైన మంత్రి అయ్యాడు మరియు భారత రాజ్యాంగ సభలో సభ్యుడిగా కూడా పనిచేశాడు, అక్కడ ఆయన సామాజిక న్యాయం రాజ్యాంగంలో పొందుపరచబడిందని నిర్ధారించాడు. భారత జాతీయ కాంగ్రెస్ (%×చీజ%) సభ్యుడిగా తదుపరి 30 సంవత్సరాలు వివిధ శాఖలతో మంత్రిగా పనిచేశాడు. ముఖ్యంగా, బంగ్లాదేశ్ ఏర్పడటానికి దారితీసిన 1971 ఇండో-పాక్ యుద్ధంలో ఆయన భారతదేశ రక్షణ మంత్రిగా ఉన్నారు. కేంద్ర వ్యవసాయ మంత్రిగా ఆయన రెండు పదవీకాలాలలో భారతదేశంలో హరిత విప్లవం మరియు భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడానికి ఆయన చేసిన కృషి ఇప్పటికీ గుర్తుండిపోతుంది, ముఖ్యంగా 1974 కరువు సమయంలో ఆహార సంక్షోభాన్ని అధిగమించడానికి అదనపు శాఖను కలిగి ఉండమని ఆయనను కోరారు. అత్యవసర పరిస్థితి తర్వాత 1977లో కాంగ్రెస్‌ను విడిచిపెట్టి, తన కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీతో పాటు జనతా పార్టీ కూటమిలో చేరారు. తరువాత ఆయన భారత ఉప ప్రధానమంత్రిగా (1977%-%79) పనిచేశారు. తరువాత 1981లో, ఆయన కాంగ్రెస్ (జె)ను స్థాపించారు.



## అంబేద్కర్ నగర్ లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు



**గుంతకల్లు ఏప్రిల్ 5 (ప్రజా తేజమ్):** స్వాతంత్ర సమరయోధుడు,సంఘ సంస్కర్త , భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని దళిత ఐక్యవేదిక నాయకులు ఎల్లిపాయల ఆనంద్ అన్నారు. దళిత వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ప్రశంసనీయమ న్నారు. భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్ నందు ఎల్లిపాయల ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, యువకులు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు పెద్దలు మాట్లాడుతూ భారతదేశంలో వలసవాదాని, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకం గా జరుగుతున్న స్వాతంత్రో ద్యమ పోరాటంతో పాటు కుల నిర్మూలన, సామాజిక సంస్కరణ ఉద్యమాల్లో కీలకంగా పని చేసిన వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్.భారత దేశ స్వరాజ్య ఉద్యమంతో పాటు తదనంతరం జరిగిన దేశ పునర్నిర్మాణంతో ముడిపడిన ఆయన జీవితం రాజకీయ, సామాజిక,చారిత్రక ప్రాధాన్యత కలిగి ఉన్నది. 1908 ఏప్రిల్ 5వ తేదీన జగ్జీవన్ రామ్ బీహార్ లోని షాబాద్ జిల్లాలోని చిన్న గ్రామమైన చంద్వాలో వసంతాదేవి,శోభిరామ్ దంపతులకు జన్మించారు. దళిత కులంలో పుట్టిన ఆయన పాఠశాల స్థాయి నుంచి కళాశాల స్థాయి వరకు చురుకైన విద్యార్థిగ. రాణించా రు అని,బాబు జగ్జీవన్ రావ్ కార్మిక శాఖ మంత్రిగా,రక్షణ శాఖ మంత్రిగా మరియు భారత ఉప ప్రధానిగా తాను చేసిన అనేక మంత్రిత్వ శాఖలలో మచ్చలేని నాయకుడిగా సేవలను అందించారని అలాంటి నాయకుడిని నేటి యువతి, యువకులు ఆదర్శంగా తీసుకొని అన్ని రంగాలలో ఎదగాలని తెలియజేస్తూ బాబు జగ్జీవన్ రావ్ సేవలను గురించి కొనియాడారు. కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ నాయకులు వై.రామదాసు, గోనాల రామ్మూర్తి,ఎం. మల్లయ్య,జె.తిమ్మయ్య, నారాయణప్ప,ఏపీ దళిత సంఘం గుంతకల్లు పట్టణ ఉపాధ్యక్షులు చింతకుంట శ్రీనివాసులు,మద్దిలేటి, తలారి.ఆనందరాజు,బాలు మరియు కాలనీ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తిరుపతి రూరల్‌లో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**ఏప్రిల్ 5,(ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి** స్వాతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్త, మాజీ భారత ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయతీ స్టాఫ్ క్వార్టర్స్ వద్దనున్న జగజ్జీవన్ రామ్ విగ్రహానికి చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముందుగా పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సమాజానికి, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండల ఎంపీపీ మూలం చంద్రమోహన్ రెడ్డి, పేరూరు పంచాయతీ సర్పంచ్ దామినేటి కేశవులు, మండల పార్టీ అధ్యక్షులు మునీశ్వరరెడ్డి, చిన్నియాదవ్, చెంచుమోహన్ యాదవ్, శెల్వం, మల్లారపు వాసు, కరమల్ల వల్లీ, ఓటేరు సుబ్రమణ్యం, రెడ్డెయ్య, నారాయణరెడ్డిలు పాల్గొన్నారు.

## దళితులను క్షమాపనలను కోరిన జిల్లా కలెక్టర్..



**ఏప్రిల్ 5,(ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి** దళిత సంఘ నాయకుల కాళ్ళ మీద పడి క్షమాపణ కోరారు చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్. ఈ దృశ్యం అందరినీ ఆశ్చర్యపరచింది. కలెక్టరు అన్న విషయాన్నీ పక్కన పెట్టి క్రింది స్థాయి అధికారుల తప్పిదానికి కలెక్టర్ కాళ్ళ మీద పడి క్షమాపణ చెప్పడం పట్ల అక్కడి ప్రజల నోట మాట రాలేదు. కలెక్టర్ అన్న స్థాయిని పక్కనపెట్టి మానవత్వాన్ని చాటిన కలెక్టర్ ను ప్రజలు అభినందిస్తున్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలో దళిత నాయకుల పేర్లు ప్రచురించకపోవడం, వారికి ఆహ్వానం అందకపోవడం, గత కొన్ని నెలలుగా దళిత నాయకులు నిర్లక్ష్యానికి గురి అవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి వాపోయారు. ఇలాంటి తప్పిదాలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు..

# స్వర్గీయ బాబూ జగ్జీవన్ రామ్ సేవలు ఎనలేనివి, ఆదర్శనీయం





## జిల్లాలో సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల మరమ్మత్తులు, పునరుద్ధరణ పనులకు పెద్ద ఎత్తున నిధులతో అభివృద్ధి చేస్తున్నాం...

**ఏప్రిల్ 5,(ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి**

భారత దేశ మాజీ ఉప ప్రధాని, సమతావాది బాబూ జగ్జీవన్ రామ్ జీవితం చిరస్మరణీయం, ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అన్నారు.

శనివారం ఉదయం స్వర్గీయ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా తిరుపతి పట్టణంలోని బైరాగి పట్టెడ నందు సాంఘిక సంక్షేమ శాఖ వారి తరపున ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ పార్క్ లోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్ . మౌర్య, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మాజీ మంత్రి పరశరత్నం తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మీడియా తో మాట్లాడారు. అనంతరం బాబూ జగ్జీవన్ రామ్ భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశ మాజీ ఉప ప్రధాని, సమతావాది బాబు జగ్జీవన్ రామ్ గారి జీవితం ఆదర్శనీయమని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి ని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర కార్యక్రమంగా జరుపుకోవాలనే ఆదేశాలను అనుసరించి ఈ రోజు ఈ కార్యక్రమం నిర్వహించుకుంటున్నామని అని అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ఘనంగా నిర్వహించు కుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అసోసియేషన్ వారు, పలు సంఘాల వారు, అధికారులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు. పలు ప్రభుత్వ కార్యాలయాల్లో, సంక్షేమ హాస్టళ్లు తదితరాల్లో వారి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి, బాబూ జగ్జీవన్ రామ్ సేవలను స్మరించుకోవడం జరుగుతోందని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్యం సిద్ధించడానికి అలాగే స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేసిన వ్యక్తి అని ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాల ప్రజల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి అని తెలిపారు. చాలా చిన్న వయస్సులోనే రాజకీయాల పట్ల ఆకర్శితులై రాజకీయాల ద్వారానే ప్రజలకు మంచి చేయగలమని నమ్మి ఎక్కడో బీహార్ లోని మారుమూల ప్రదేశం నుండి వచ్చి తన రాజకీయ జీవితంలో ఎంఎల్ఏ , ఎంఎల్సి , మంత్రి , మరియు కేంద్రంలో క్యాబినెట్ మంత్రిగా, ఉప ప్రధాని గా వివిధ హోదాలలో 32 ఏళ్ల పాటు పనిచేసి నేడు మనందరి మనసులలో నిలిచిపోయారని అన్నారు. పలు శాఖలకు మంత్రిగా పని చేసిన ఆయన కార్మిక శాఖ మంత్రిగా పని చేసినప్పుడు కార్మికులకు వేతనాలు, భద్రత తదితర వాటిపై పలు సంస్కరణలు తీసుకుని వచ్చారని, అవి ఇప్పటికీ అమలులో ఉన్నాయని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని, బలహీన వర్గాలకు చెందిన వారి కోసం సివిల్ ప్రొటెక్షన్ రైట్ యాక్ట్ ను తీసుకుని వచ్చారని వారి సేవలు ఆదర్శనీయమని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ కోసం తన వంతు పాత్ర పోషించారని అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ వంటి మహోన్నత వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని యువత తమ జీవితంలో ముందుకు వెళ్ళాని ఆకాంక్షించారు. మీడియాతో మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి కూడా ఎన్టీఆర్ జిల్లాలో ఒక గురుకుల పాఠశాలలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. మరీ ముఖ్యంగా సంక్షేమ హాస్టళ్ల లో వసతుల కల్పనపై ప్రతేక దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని సూచించారని, ఆ దిశలో మన జిల్లాలో సాంఘిక సంక్షేమ హాస్టళ్ల, బీసీ, ట్రైబల్ వెల్ఫేర్ హాస్టళ్లలో, గురుకుల పాఠశాలలలో ఉన్న మరమ్మత్తులు, పునరుజ్జీవన పనులు పెద్ద ఎత్తున 25 కోట్ల సిఎస్ఆర్ నిధులతో మరియు డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్, ఎంపీ లాడ్స్ నిధులతో చేపట్టడం జరుగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదర్శవంతమైన %ూ%4 విధానం మేరకు పేదరికంలో ఉన్న బడుగు బలహీన వర్గాల వారికి అట్టడుగు 20 శాతం మందికి టాప్ లో ఉన్న పది శాతం మందితో అనుసంధానం చేసి వారి జీవన ప్రమాణాలను పెంచే కార్యక్రమానికి ఈ మధ్యనే శ్రీకారం చుట్టారు అని, ఆ మేరకు జిల్లాలో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మన జిల్లాలో అట్టడుగు 20 శాతం మంది పేదలను, టాప్ పది శాతం వారిని గుర్తించడం జరిగిందని, త్వరలో అనుసంధానించి చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గారి 118 జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా ఘనంగా చేపట్టి పెద్ద ఎత్తున నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు. ప్రజా నాయకుడు సంఘసంస్కర్త ప్రజా సేవకుడు మాజీ ఉప ప్రధాని గా ప్రజలకు సేవ అందించారని కొనియాడారు. ముఖ్యంగా ఎస్సీ ఎస్టీలకు అబివృద్ధికి అనేక సంస్కరణలు చేశారని, స్వాతంత్ర ఉద్యమానికి ఎనలేని కృషి చేశారని తెలిపారు. అలాగే ప్రస్తుత ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ అమలుతో 20187 కోట్లు రూపాయలను ప్రస్తుత బడ్జెట్ నందు కేటాయించడం జరిగిందనీ, ఖచ్చితంగా ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమ, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, పేదలను అభివృద్ధి పథంలో తీసుకురావాలని సదుద్దేశంతో సిఎం పి4 విధానాన్ని అమలుకు శ్రీకారం చుట్టడం జరిగిందని తీసుకురావడం జరిగిందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన 10 నెలలోనే ఎన్నో పలు ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు.

మున్సిపల్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమం తర్వాత ఇండియన్ పొలిటికల్ సిస్టం ఏర్పడినపుడు బాబూ జాగ్జీవన్ రామ్ గారు ఎంతో ప్రముఖ పాత్ర వహించారని, ముఖ్యంగా ఇండో పాక్ యుద్ధం 1971 జరిగినప్పుడు కీలక స్థానంలో ఉన్నారని, అగ్రికల్చర్ మంత్రిగా గ్రీన్ రెవల్యూషన్ రావడానికి కారకులయ్యారు అని పేర్కొన్నారు. సమాన హక్కుల పోరాటానికి కృషి చేశారని, వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పరశ రత్నం, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, తిరుపతి మాజీ ఎంఎల్ఏ సుగుణమ్మ బాబూ జాగ్జీవన్ రామ్ గారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ సాధికార అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, డిఎంహెచ్ఓ బాలాజీ నాయక్, పలువురు సంఘ నాయకులు, సంక్షేమ శాఖ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎంసీ చైర్మన్ బీసీకి ఇచ్చినందుకు మంత్రి రామానాయుడుకు బీసీ నేతల కృతజ్ఞతలు.

**పాలకొల్లు. ప్రజా జ్యోతి.( కొట్టి రామం ) ఏప్రియల్ 5.**



పాలకొల్లు ఏఎంసీ చైర్మన్ పదవిని బీసీ సామాజికవర్గానికి చెందిన సీనియర్ నాయకుడు కోడి విజయభాస్కర్ ను నియమించినందుకు ఇచ్చినందుకు మంత్రి నిమ్మల రామానాయుడుకు నియోజకవర్గం బీసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు పాలకొల్లు లయన్స్ కమ్యూనిటీ హాల్ నందు బీసీ నాయకులు శనివారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ ప్రభుత్వ పదవుల్లోను, పార్టీ పదవులలోను బిసి లకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్న తెలుగుదేశం పార్టీకి బీసీలు ఎప్పుడు రుణపడి ఉంటారని అన్నారు. వెనుకబడిన వర్గాలకు తెలుగుదేశం వ్యవస్థాపకులు ఎన్టీఆర్ రిజర్వేషన్ కల్పించారని నాటి నుంచి బిసి లకు టీడీపీ ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ వరవడి కొనసాగిస్తుండగా పాలకొల్లు నియోజకవర్గంలో మంత్రి రామానాయుడు బీసీ, వెనుకబడిన వర్గాలను సమన్యాయంతో చూస్తున్నారని ఆయన అన్నారు. టిడిపి బిసి నాయకులు పెచ్చెట్టి బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నెముకగా నిలుస్తున్నారని చంద్రబాబు నాయుడు అంటారని ఇక్కడ పాలకొల్లు నియోజవర్గంలో మంత్రి నిమ్మల రామానాయుడు బీసీలకు వెన్నెముకగా నిలుస్తున్నారని ఆయన కొనియాడారు. నియోజకవర్గంలో బిసి, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కమ్యూనిటీ హాలు ల నిర్మాణానికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. పాలకొల్లు బీసీ కమ్యూనిటీ హాల్ కు గతంలో టీడీపీ ప్రభుత్వం లో అప్పుడు ఎమ్మెల్యే గా ఉన్న నిమ్మల కోటి 50 లక్షలు మంజూరు చేసినిర్మాణం పనులు చేపట్టారన్నారు. నిర్మాణం పూర్తి కాని ఆ భవనం ను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. గత కార్తీక వన సమారాధనలో రామానాయుడు తిరిగి మన ప్రభుత్వం వస్తుందని వచ్చిన తర్వాత నిధులు మంజూరు చేయించి కమ్యూనిటీ హాలు నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి రాగానే బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మూడు కోట్ల నిధులు మంజూరు చేయించారన్నారు మార్కెట్ యార్డ్ చైర్మన్ బీసీ సామాజిక వర్గానికి ఇచ్చినందుకు బీసీలు ఆయనకు రుణపడి ఉంటారన్నారు. బీసీ నాయకులు మాట్లాడుతూ పాలకొల్లు బీసీలకు కమ్యూనిటీ హాల్ నిర్మాణము 25 సంవత్సరాల కల ఆని ప్ర మంత్రి రామానాయుడు నెరవేర్చుతున్నారని బీసీలందు ఆయనకే అండర్జండగా ఉంటారని అన్నారు టిడిపి నాయకులు గండేటి వెంకటేశ్వర మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గంలో మార్కెట్ యార్డుకు ఎంతో ప్రాధాన్యత ఉందని ప్రాధాన్యత కలిగిన చైర్మన్ పదవిని బీచి వర్గానికి ఇవ్వడం బీసీలకు ఒక విధమైన శక్తి వచ్చిందని ఎన్టీఆర్ ఆశయాలను చంద్రబాబు నాయుడు ఆ తెలుస్తుండగా పాలకొల్లులో నిమ్మల రామానాయుడు కొనసాగిస్తున్నారని ప్రస్తావించారు అనంతరం మాట్లాడిన పలువురు తెలుగుదేశం నాయకులు నియోజకవర్గంలో రామానాయుడు కాపాడుతున్న అభివృద్ధి పనులను పరిపాలనపరంగా తీసుకుంటున్న నిర్ణయాలను ప్రశ్నించారు ఈ సమావేశంలో కడలి పాండురంగారావు కుక్కల సత్యనారాయణ మామిడి చెట్టు పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు


# బీసీల అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం: ఆముదాల తులసి దాస్

**ఏప్రిల్ 5,(ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి**

బీసీల అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమని తిరుపతి తెలుగుదేశం పార్టీ శాలివాహన పార్లమెంట్ అధ్యక్షుడు ఆముదాల తులసి దాస్ అన్నారు. ఆంధ్ర రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా నరసింహా యాదవ్ నియమితులైన విషయం విదితమే. ఈ నేపథ్యంలో నరసింహయాదవ్ ను ఆముదాల తులసి దాస్ వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా శనివారం కలిసి వారిని దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆముదాల తులసి దాస్ మాట్లాడుతూ నిరంతరం పార్టీ కోసం శ్రమపడిన నరసింహ యాదవ్ కు ఆంధ్ర రాష్ట్ర సీఎం నారా చంద్రబాబు నాయుడు సముచిత స్థానం కల్పించడం శుభ పరిణామం అని అన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కృపతో నరసింహ యాదవ్ మరిన్ని పదవులు చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలియజేశారు. కూటమి ప్రభుత్వంలో బీసీలకు బంగారు భవిష్యత్తు ఉందని స్పష్టం చేశారు... ఈ కార్యక్రమంలో శాలివాహన కులస్తులు కృష్ణ, హరి ప్రసాద్,రేవంత్ కుమార్, ప్రవీణ్ గురునాథం మురళి సుజాత లావణ్య బిందు మాధవి టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవారి సేవలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్..



**ఏప్రిల్ 5,(ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి**

శనివారం ఉదయం తిరుమల శ్రీవారిని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. శ్రీవారి దర్శనానంతరం రంగనాయక మండపం నందు మంత్రికి వేద పండితులు ఆశీర్వచనం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం వెంగమాంబ అన్నప్రసాద కాంప్లెక్స్ నందు కుటుంబ సభ్యులతో కలిసి సామాన్య భక్తుల వలె అందరితో కలిసి భోజనం చేసారు.

# ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు..

## 8 ఎర్రచందనం దుంగలు, రెండు మోటారు సైకిళ్లు స్వాధీనం..



**ఏప్రిల్ 5,(ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి**

కడప ఫారెస్టు డివిజన్ ప్రొద్దుటూరు రేంజిలో ఇద్దరు ఎర్రచందన స్మగ్లర్లను అరెస్టు చేయడంతో పాటు, వారి నుంచి 8ఎర్రచందనం దుంగలు, రెండు మోటారు సైకిళ్లను టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్కోర్స్ చీఫ్ సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణతో కడప సబ్ కంట్రోల్ ఆర్ఐ చిరంజీవులుకు చెందిన ఆర్ఎస్ఐ పీ. నరేష్ టీమ్, స్థానిక పత్తూరు ఎఫ్బీఓ లింగా నాయక్ తో కలసి ఆ ప్రాంతంలోని తెలుగు గంగ కెనాల్ నుంచి ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లను తనిఖీ చేసుకుంటు వెళ్లారు. కడప జిల్లా ఖాజీపేట మండలం, ప్రొద్దుటూరు రేంజి లోని పత్తూరు ఫారెస్టు బీటు పరిధిలోని కేసీ కెనాల్ వద్దకు చేరుకోగా ఇద్దరు వ్యక్తులు మోటారు సైకిళ్లపై నిలబడి కనిపించారు. వారిని సమీపించడంతో, వారు టాస్క్ ఫోర్సు సిబ్బందిని చూసి మోటారు సైకిళ్లను వదిలి పారిపోసాగారు. వారిని వెంబడించిన టాస్క్ ఫోర్సు సిబ్బంది వారిని పట్టుకోగలిగారు. ఆ చుట్టుపక్కల పరిశీలించగా, ఒక చోట ఎర్రచందనం దుంగలను డంప్ చేసి ఉంది. అక్కడ 8 ఎర్రచందనం దుంగలు ఉండగా, వాటితో పాటు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని కడప జిల్లాకు చెందిన వారుగా గుర్తించారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి - చీర్ల కిరణ్.

**ఏప్రిల్ 5,(ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి**



బాబూజీగా ప్రసిద్ధి చెంది, ఒక భారతీయ స్వాతంత్ర్య కార్యకర్తగా రాజకీయ నాయకుడిగా 30 సంవత్సరాలకు పైగా వివిధ శాఖలతో మంత్రిగా, ఉప ప్రధాని గా పనిచేసిన గొప్ప నాయకులు డాక్టర్ %శ్రీశ్రీ% బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి గజమాల తో ఘనంగా నివాళులు అర్పించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సి.పి.ఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అసోసియేట్ అధ్యక్షులు తిరిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్, ప్రధాన కార్యదర్శి శ్రీహరి చౌదరి, కోశాధికారి గుంటూరు రేఖ, డిప్యూటీ సెక్రటరీ ధరణి కుమార్, అంకయ్య తదితరులు.

# బాబు జగజీవన్ రామ్‌కు ఎస్వీయూలో నివాళులు



**ఏప్రిల్ 5,(ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి**

భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలనూ ఎస్వీయూలో ఘనంగా జరిగాయి. ఎస్వియు లో పరిపాలన భవనం ఎదుట ఆయన చిత్రపటానికి ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు లు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని, దేశం కోసం పాటుపడిన గొప్ప నాయకుల్లో ఆయన ఒకరనీ, ఎస్సీ,ఎస్టీ, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి జగజ్జీవన్ రామ్ ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ కామర్స్ మేనేజ్మెంట్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆచార్య పీవీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

ఏప్రిల్ 5,(ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి

మధురైలో జరుగుతున్న సిపిఎం 24వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు తిరుపతి నుంచి సిపిఎం జిల్లా ప్రతినిధి బృందం బయలుదేరి వెళ్లడం జరిగింది . ఈ సందర్భంగా తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి సుత్తి కొడవలి నక్షత్రపు జెండాను ఊపి ప్రారంభించడం జరిగింది. మధురై మహాసభల బహిరంగ సభ కొరకు వెళుతున్న ప్రతినిధి బృందంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ జయచంద్ర, డాక్టర్ పి సాయి లక్ష్మి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి హేమలత డి.వై.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు ఎం నరేంద్ర డివైఎఫ్ఐ నగర నాయకులు అజయ్ కుమార్ తదితరులు వెళ్లడం జరుగుతున్నది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి మాట్లాడుతూ నేడు దేశంలో సిపిఎం మహాసభలు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్నాయి అన్నారు దేశంలో అవలంబిస్తున్న నూతన ఆర్థిక విధానాల ఫలితంగా పేదలు మరింత పేదలుగా మారిపోతున్నారు అన్నారు కార్మికులకు సరైన వేతనం లేదన్నారు దేశంలో మతోన్మాదం పెరిగిపోయింది అన్నారు ఆకలి దారిద్రం నిరుద్యోగం దేశాన్ని పట్టిపీడిస్తున్న పాలకులు ఎటువంటి దృష్టి లేదు అన్నారు. నేడు దేశంలో సిపిఎం మహాసభలు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్నాయి అన్నారు. దేశంలో అవలంబిస్తున్న నూతన ఆర్థిక విధానాల ఫలితంగా పేదలు



మరింత పేదలుగా మారిపోతున్నారు అన్నారు. కార్మికులకు సరైన వేతనం లేదన్నారు దేశంలో మతోన్మాదం పెరిగిపోయింది అన్నారు. ఆకలి దారిద్రం నిరుద్యోగం దేశాన్ని పట్టిపీడిస్తున్న పాలకులు ఎటువంటి దృష్టి లేదు అన్నారు. నేటి కేంద్ర ప్రభుత్వం మనుషుల మధ్య విభేదాలు సృష్టించి దేశాన్ని మత ప్రాతిపదిక మీద విభజించాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నదని అన్నారు. ఈ మతోన్మాద శక్తులు కార్పొరేట్ కోటీశ్వరులతో మమేకమై దేశాన్ని దోచుకుంటూ దేశ ప్రజలపై భారాలను మోపుతున్నాయని, అనేక ప్రజావ్యతిరేక, కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చి ప్రజలను హింసిస్తున్నాయని తెలిపారు. రాష్ట్రాల పట్ల వివక్ష పాటిస్తూ నిధులు కేటాయింపులో అన్యాయం చేస్తున్నాయని తెలిపారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నాయని తెలిపారు. సిపిఎం 24వ అఖిలభారత మహాసభల్లో ప్రజా సమస్యలే పరిష్కార వేదికగా జరుగుతున్నాయని అన్నారు. దేశ ప్రజలు మతోన్మాదుల ఆగడాలను సాగనీయరని ఆ విశ్వాసం తమకు ఉన్నదని తెలిపారు. కాబట్టి రాబోయే రోజుల్లో దేశం పోరాటల వేదికగా మారుతున్నాయి. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బుజ్జి, గండికోట నాగ వెంకటేష్ మోహన్ రావు పద్మ ముఖేష్ రావు తదితరులు పాల్గొన్నారు .

# బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**దళితుల అభివృద్ధికి బాబు చేసిన కృషి మరువలేనిది: ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.**

**కుల రహిత సమాజం కోసం బాబు జగజ్జీవన్ రామ్ తపన ఆదర్శం: తనికెళ్ల సత్య రవికుమార్**

**అరుంధతి యువసేన ఆధ్వర్యంలో ఘనంగా జయంతి, విగ్రహానికి నివాళులు, కేక్ కటింగ్**

ప్రజాజ్యోతి న్యూస్/ జీలుగుమిల్లి : జీలుగుమిల్లి మండలం కేంద్రంలో దర్భగూడెం గ్రామ పంచాయతీలో స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. అరుంధతి యువసేన సంఘం, అరుంధతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, దళిత వర్గాల అభివృద్ధి కోసం బాబు జగజ్జీవన్ రామ్ చేసిన కృషి అభినందనీయం అని కొనియాడారు. ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని జగజ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి తనికెళ్ల సత్య రవికుమార్, వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ సున్నం సురేష్, టిడిపి గ్రామ ప్రెసిడెంట్ తమ్మన సాంబశివరావు, అంబేద్కర్ సంఘం ప్రెసిడెంట్, కుమ్మరిపల్లి ప్రకాశం, సంఘం పెద్దలు జాలా పెద్దిరాజు, తగరం నాగు, యూత్ అధ్యక్షులు కలపాల రాము, ఆదూరి రాంబాబు, వంశీ,



అప్పలరాజు గూడెం యూత్ సభ్యులు బిజెపి నాయకులు సుబ్బారావు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి, బాబు జీవితం, సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా తనికెళ్ల సత్య రవికుమార్ మాట్లాడుతూ, బాబు జగజ్జీవన్ రామ్ కుల రహిత సమాజం కోసం పోరాటం చేశారని, అన్ని వర్గాల సమానత్వాన్ని చాటిచెప్పిన మహనీయుడిగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. కేంద్ర మంత్రివర్గంలో అత్యధిక కాలం మంత్రిగా, భారత ఉపప్రధానిగా సేవలందించిన ఆయన జీవితం ప్రతి పౌరుడికి ప్రేరణగా నిలవాలని అన్నారు. జగజ్జీవన్ రామ్ స్ఫూర్తితో సమాజాన్ని ముందుకు తీసుకెళ్లేలా ప్రతి యువకుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

**ఐ.సి.ఆర్.పి కూడా తన యొక్క విధులను సక్రమంగా నిర్వహించాలి**

**ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ పూజారి సత్యన్నారాయణ**

పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ : ప్రకృతి వ్యవసాయాన్ని ప్రతీ ఒక్క రైతు అవలంభించుకుని అధిక దిగుబడులను సాధించాలని ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ పూజారి సత్యన్నారాయణ అన్నారు. ప్రాజెక్ట్ లో చేరిన మొదటి రోజునే రణస్థలం డివిజన్ పరిధిలో పొందూరు మండలం రాపాక రైతు సేవా కేంద్రం లో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని రైతులతో మమేకమై విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలన్నారు.రసాయన పురుగుల మందులు , ఎరువులు వాడటం ద్వారా ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు.రైతులు పంట సాగులో సేంద్రీయ ఎరువులు , ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో తయారు చేసిన కషాయలు వాడటం వల్ల భూసారం పెరిగి అధిక దిగుబడులు పొందవచ్చునని సూచించారు. ప్రకృతి వ్యవసాయం ఒక ఉద్యమంగా గ్రామస్థాయిలో వెళ్లాలని పిలుపునిచ్చారు.ఐ .సి. ఆర్. పి పరిధిలో తనకు కేటాయించిన గ్రామంలో రైతులు అందరి చేత మొత్తం



విస్తీర్ణంలోనైనా ప్రకృతి వ్యవసాయాన్ని పకడ్బందీగా చేయాలన్నారు.ప్రతి ఐ.సి.ఆర్.పి కూడా తన యొక్క విధులను సక్రమంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. కె.ఏ.పి నవధాన్యాల ప్రణాళిక ను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

## ఈసారైనా ఏవో రాంప్రసాద్ పై చర్యలు తీసుకోవాలని విచారణ కమిటీ అధికారి,డి సి హెచ్ ఎస్ డాక్టర్ మజీదా బీ కి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ వినతి

గుంతకల్లు ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి): గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏవో రాంప్రసాద్ అవినీతి ఆరోపణలు,వివక్షత చేష్టలు,మహిళలను లైంగిక వేధింపులు పాల్పడుతున్న ఏవో రాంప్రసాద్ పై శనివారం మూడవ సారి విచారణ కోసం వచ్చిన విచారణ కమిటీ అధికారి గుంటూరు జిల్లా డి సి హెచ్ ఎస్ డాక్టర్ మజీదా బి కి గుంతకల్లు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్ ఆధ్వర్యంలో ఏవో రాంప్రసాద్ పై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ గుంతకల్లు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో ఏవోగా పనిచేస్తు న్న రాంప్రసా ద్ మహిళా సిబ్బందిని లైంగిక వేధింపులు కు,వికృత చేష్టలకు కింది స్థాయి సిబ్బందిని బూతులతో తిట్టడం,అవినీతి అక్రమాలకు పాల్పడడం తదితర విషయా ల మీద మా పార్టీ ఆధ్వర్యం లో 26/12/ 2024 తేదీ నుండి ఏవో రాంప్రసాద్ మీద ప్రభుత్వం క్రమశిక్షణ చర్యలు తీసుకోవా లని గత నాలుగు నెలలుగా పోరాటం చేస్తూ జిల్లా,రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగినది.అందుకు ప్రభుత్వం స్పందించి మొదట 28/12/ 2025 సత్యసాయి జిల్లా మడకశిర ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ డాక్టర్ దివాకర్, మరో ఇద్దరితో, మరల రెండో సారి 1/2/2025 తేదిన కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ డాక్టర్ బాలాజీ కుమార్,డోన్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ఏవో శైలజ,మరొకరు కలిసి ఏవో రాంప్రసాద్ పైన వచ్చిన ఆరోపణల మీద విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదికను ఇవ్వడం జరిగినది.అయినా ఇప్పుడు వరకు ప్రభుత్వం ఏవో రాంప్రసాద్ మీద క్రమశిక్షణ చర్యలు తీసుకో కుండా మరల మూడోసారి విచారణ చేపట్టడం అంటే వాస్తవాలను నిర్వీర్యం చేసి ఏవో రాంప్రసాద్ ను కాపాడ డానికి అధికార



పార్టీ నాయకు ల మెప్పు పొందడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. ఇప్పటికైనా తమరి విచారణ కమిటీ పూర్తి అయిన తర్వాత ఏవో రాంప్రసాద్ పైన చర్యలు తీసుకుంటే ప్రజలు హర్షిస్తార ని,లేకపోతే ప్రభుత్వం మీద, విచారణ కమిటీ అధికారుల మీద తీవ్ర వ్యతిరేకత వచ్చే పరిస్థితి ఉందని తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కమిటీ సభ్యులు రఘునాథ్ రెడ్డి, జిలాన్,సత్తార్, ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు నియోజకవర్గ కార్యదర్శి ఆశాభి, పట్టణ కార్యదర్శి మాబూని, ఐఎఫ్టియు నాయకులు నారాయణ, రాందాస్,విశ్వనాథ్,జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంకై ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే ఆరణి..



ఏప్రిల్ 5,(ప్రజా జ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి

తిరుపతిలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శనివారం ప్రజాదర్బార్ ను నిర్వహించారు. ఈ ప్రజాదర్బార్ లో స్థానిక ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వచ్చిన వినతుల్లో మున్సిపల్ కార్పోరేషన్ కు సంబంధించి, రెవెన్యూ శాఖకు సంబంధించి, టిటిడి, దేవాదాయ శాఖకు సంబంధించి, పోలీసు శాఖకు సంబంధించి, నీటిపారుదల శాఖకు సంబంధించి, ఏపీ ఎస్పిడీసీఎల్ కు సంబంధించి, ఏపిఎంఎస్ డి సి కి సంబంధించి, సహకార శాఖకు సంబంధించి మొత్తంగా 35 వినతులు ఎమ్మెల్యే కి అందించగా.. ఈ వినుతులన్నిటిని ఆయా శాఖలకు పంపి త్వరితగతిన పరిష్కారించాలని ఎమ్మెల్యే సంబంధించిన అధికారులను ఆదేశించారు. కాగా మాజీ కౌన్సిలర్ నాగభూషణం, కౌన్సిలర్ నరసింహా ఆచారి నగరంలోని తూర్పు ప్రాంతంలోని లోతట్టు ప్రాంతాలు భారీ వర్షాలకు ముంపుకు గురవుతున్నట్లు ఎమ్మెల్యే కి వినతి పత్రం ఇచ్చారు. తిరుమల కొండను అనుకుని కాంటూరు కందకాలు నిర్మించి వర్షపు నీటిని బాలాజీ రిజర్వాయర్ కు మళ్ళించి వరద ముప్పును అరికట్టాలని ఆయన కోరారు. అదే విధంగా ఎస్కే బాబు మరికొందరు కార్పొరేటర్ లు ఎమ్మెల్యే కు వారి, వారి వార్డులకు సంబంధించిన సమస్యల పరిష్కారం కొరకు వినతులను అందించారు. ఈ క్రమంలో.. మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ హుసేన్, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏడి రామాంజనేయులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


## గ్రామస్తులు విరాళలతో ఉత్సవ విగ్రహాలు

ప్రజా జ్యోతి ప్రతినిధి కళ్యాణదుర్గం

కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి గ్రామస్తులు విరాళాలు రూపంలో వేసుకుని ఉత్సవ విగ్రహాలను(రామ,సీత, లక్ష్మణ, ఆంజనేయ) నేడు గ్రామ పెద్దలు తీసుకురావడం జరిగింది. గ్రామంలో ఊరేగింపుగా పూజలు చేస్తూ ఆంజనేయస్వామి ఆలయం వరకు తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రంగారెడ్డి, మారెప్ప, మల్లికార్జున ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థినీల పై అసభ్యంగా ప్రవర్తించిన వారి పై కఠిన చర్యలు ఏవి ?




బద్వేల్ ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి న్యూస్)

బద్వేలు పట్టణంలో వరుసగా విద్యాసంస్థలలో విద్యార్థినీల పై జరుగుతున్న వరుస ఘటనల పై చర్యలేవి అని %ఙఖీ×% మహిళా జిల్లా కన్వీనర్ గురు దేవి డిమాండ్ చేశారు. శనివారం %ఙఖీ×% ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గురు దేవి మాట్లాడుతూ ..విద్యార్థినిలు పై జరుగుతున్న వరుస ఘటనలతో విద్యా శాఖ అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనపడుతుందన్నారు. లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో జరిగిన సంఘటన మరువక ముందే %ూాం=% స్కూల్ లో మళ్ళీ అదేపరిస్థితి జరిగిందన్నారు. విద్యార్థినిలు పై అసభ్యంగా ప్రవర్తించిన వారి పట్ల ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని,అలాగే విద్యా సంస్థలలో ఇటువంటి వారిని పెట్టుకున్న లిటిల్ ఫ్లవర్,%ూాం=% స్కూల్ ల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ప్రతి స్కూల్ లో విద్యాశాఖ,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ లు నిర్వహించాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. విద్యా శాఖ అధికారులు నిరంతర పర్యవేక్షణ తనిఖీలు చేయాలని అన్నారు. బద్వేలు లో జరిగిన పరిక్షా కేంద్రాల ఎం ఈ వో కూడా బాధ్యుడే అన్నారు. ఎం ఈ ఓ నీ సస్పెండ్ చేయాలని కోరుతున్నామన్నారు. అసభ్యంగా ప్రవర్తించిన వారి పై కఠిన చర్యలు తీసుకొని స్కూలు గుర్తింపు లను రద్దు చేయాలని మరొకరికి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని లేని పక్షంలో %ఙఖీ×% ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్త ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మహిళా కోకన్వీనర్ నాగేశ్వరి ,నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సుమో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న - అర్బన్ సిఐ రాజగోపాల్



బద్వేల్ ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి న్యూస్)

శనివారం స్థానిక పట్టణంలోని నెల్లూరు రోడ్డులో సుమో స్టాండ్ వద్ద.. డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన అర్బన్ సీఐ రాజగోపాల్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వాహనాలు నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే మద్యం సేవించి గాని. మొబైల్ మాట్లాడుతూ గాని. వాహనాలు నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎస్ఐ లు రవికుమార్, సత్యనారాయణ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ ..

**బాపట్ల, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)**

గొప్ప సామాజిక సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడైన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ పేర్కొన్నారు.బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి కార్యక్రమం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల వసతి గృహంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, బుడా చైర్మన్ శలగాల రాజశేఖర్ బాబు, ఆర్డీవో పి గ్లోరియా, తదితరులు పుష్పమాలలతో ఘనంగా నివాళు లర్పించారు. జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థినీలకు జిల్లా సంయుక్త కలెక్టర్, శాసనసభ్యులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

బాబు జగ్జీవన్ రామ్ ను ప్రేరణగా తీసుకుని విద్యార్థినీలు ముందుకు సాగాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. ఎస్సీల నుంచి తొలి రాజకీయ నాయకుడు, భారత ఉప ప్రధానిగా ఎదిగిన గొప్ప వ్యక్తిగా ఆయన అభివర్ణించారు. మంత్రి పదవులను సమర్ధంగా నిర్వహించారని, మంత్రిగా ఆయన పనిచేసిన కాలంలో హరిత విప్లవం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. పేదరికం నుండి వచ్చిన జగ్జీవన్ రామ్ ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగారని, భారత దేశ సంక్షేమ కోసం ఎన్నో సంస్కరణలు చేశారన్నారు. బీహార్ రాష్ట్రంలో ఆయన పుట్టిన ఊరు సందర్శించి, ఆయన చరిత్ర తెలుసుకునే అవకాశం లభించిందని విద్యార్థినీలకు ఆయన వివరించారు. ఆర్థికంగా అత్యంత వెనుకబడిన సామాజిక వర్గాలకు మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రతినెల మూడో శుక్రవారం ఎస్టీలు, దివ్యాంగుల కోసం ప్రత్యేక పిజిఆర్ఎస్ నిర్వహిస్తున్నామని చెప్పారు. స్పెషల్ డ్రైవ్ ద్వారా జిల్లాలో మూడు వేల మందికి ఆధార్ కార్డులు, జనన ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా అందించామన్నారు. బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ సాధించిన విజయాలను భావితరాలకు వివరించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతి కార్యక్రమాలను ప్రభుత్వ వసతి గృహాలలోనే నిర్వహించాలని ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలను ప్రభుత్వం దేవాలయాలుగా భావిస్తున్నందున ఇక్కడే నిర్వహిస్తామన్నారు. భారతమాత ముద్దుబిడ్డ జగ్జీవన్ రామ్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. 40 సంవత్సరాలు పార్లమెంటు సభ్యుడిగా, 34 ఏళ్ల పాటు కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పనిచేసి చరిత్రలో నిలిచిన గొప్ప నాయకుడన్నారు. ఏ శాఖను కేటాయించినప్పటికీ తన ప్రతిభా పాటవాళ్లను చాటుకుని, ఉన్నత విలువలతో మంచి పాలన అందించారన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం విరోచితంగా పోరాడిన యోధుడని ఆయన చెప్పారు. ఆయనలోని పోరాట పటిమ, ప్రతిభ పాటవాలను గుర్తించిన ఆనాటి ప్రభుత్వాలు క్యాబినెట్లో వివిధ పదవులను కేటాయించిందరన్నారు. ఆయన గొప్పతనాన్ని చాటి చెప్పడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి జాతీయ పండుగలా జరపడం సంతోషదాయకమన్నారు. యుద్ధము, హరిత విప్లవంలో విజయకేతనాన్ని ఎగరవేశారని తెలిపారు. అలాంటి వారిని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని వివరించారు విద్యతోనే పేదరికాన్ని జయించవచ్చని చాటి చెప్పిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ అని బుడా చైర్మన్ శలగాల రాజశేఖర్ బాబు తెలిపారు. విద్య, ఆర్థిక రంగాలలో అడుగులు ముందుకు వేసినప్పుడే నిజమైన స్వాతంత్రం సాధించినట్లు అవుతుందన్నారు. రాజకీయ రంగంలో తనదైన ముద్ర వేసుకుని చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. మీ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకునే అవకాశం విద్యతోనే సాధ్యమన్నారు. అంటరానితనం నిర్మూలనకు ఆయన బీజాలు వేశారన్నార. సమన్యాయం అన్ని సామాజిక వర్గాలకు వర్తించాలనే దిశగా జగ్జీవన్ రామ్ చేపట్టిన కార్యక్రమాలను ఆయన వివరించారు. కార్యక్రమంలో ఆర్డీవో పి గ్లోరియా, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ సాధికారత అధికారి రాజా దెబోరా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఎస్ విజయమ్మ, ఎస్సీ, ఎస్టీ నాయకులు చారువాక, ఎన్ ధర్మానాయక్, జి నాగమణి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

**ఐ.సి.ఆర్.పి కూడా తన యొక్క విధులను సక్రమంగా నిర్వహించాలి**

**ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ పూజారి సత్యన్నారాయణ**

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రకృతి వ్యవసాయాన్ని ప్రతీ ఒక్క రైతు అవలంభించుకుని అధిక దిగుబడులను సాధించాలని ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ పూజారి సత్యన్నారాయణ అన్నారు. ప్రాజెక్ట్ లో చేరిన మొదటి రోజునే రణస్థలం డివిజన్ పరిధిలో పొందూరు మండలం రాపాక రైతు సేవా కేంద్రం లో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని రైతులతో మమేకమై విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలన్నారు.రసాయన పురుగుల మందులు , ఎరువులు వాడటం ద్వారా ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు.రైతులు పంట సాగులో సేంద్రీయ ఎరువులు , ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో తయారు చేసిన కషాయలు వాడటం వల్ల భూసారం పెరిగి అధిక దిగుబడులు పొందవచ్చునని సూచించారు.

ప్రకృతి వ్యవసాయం ఒక ఉద్యమంగా గ్రామస్థాయిలో వెళ్లాలని పిలుపునిచ్చారు.ఐ .సి. ఆర్. పి పరిధిలో తనకు కేటాయించిన గ్రామంలో రైతులు అందరి చేత మొత్తం విస్తీర్ణంలోనైనా ప్రకృతి వ్యవసాయాన్ని పకడ్బందీగా చేయాలన్నారు.ప్రతి ఐ.సి.ఆర్.పి కూడా తన యొక్క విధులను సక్రమంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. కె.ఏ.పి నవధాన్యాల ప్రణాళిక ను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని కోరారు.



# జగన్ పాలనలో సాగునీటి వ్యవస్థను గాలికి వదిలేసారు.





**రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు**

**రూ 1.26 కోట్లతో పంట కాలవలు, డ్రైన్ల వెంబడి రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన**

**పాలకొల్లు. ప్రజాజ్యోతి (కొట్టి రామం )** ఏప్రియల్ 5.జగన్ ఐదేళ్ల పాలనలో సాగునీటి వ్యవస్థను గాలికి వదిలేసారని పంట కాలువలు, మురుగు కాలువలు పూడిక తీత పనులకు నోచుకోలేదని వైసీపీ నాయకులు జెండాలు పట్టుకుని వస్తే నిలదియ్యాలని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పోడూరు మండలం పెనుమదంలోని నాలుగు ప్రాంతాలలో శనివారం రూ 1.26 కోట్లతో పంట కాలవలు, డ్రైన్ల వెంబడి రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి నిమ్మల శంకుస్థాపన చేశారు. కాలువల వెంబడి స్వయంగా మోటార్ సైకిల్ నడుపుకుంటూ రైతులు, కూటమి నాయకులతో కలిసి వెళ్లారు. ఆయా ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ప్రజలు మహిళలు మంత్రి రామానాయుడుకు పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. అప్పన్న చెర్వులో పెనుమదం బ్రాంచి ఛానెల్ పై రూ. 44.90 లక్షలతో నిర్మించనున్న గ్రావెల్ రహదారికి, పెనుమదం యస్ అర్ పేట వద్ద రామ సీత కాలువ ఛానెల్ పై రూ. 39.50 లక్షలతో నిర్మించనున్న గ్రావెల్ రహదారికి, పెనుమదం లో కాజ మేజర్ డ్రైన్ పై రూ. 29 లక్షలతో నిర్మించనున్న గ్రావెల్ రహదారికి, నేరేడుమిల్లి మైనర్ డ్రైన్ పై రూ.10 లక్షలతో నిర్మించనున్న గ్రావెల్ రహదారికి మంత్రి నిమ్మల రామానాయుడు శంకుస్థాపన చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం అయిదేళ్ల పాలనలో కాలువ లాకులు, షట్టర్స్, డోర్స్, రోప్స్ వంటి వాటికి మరమ్మత్తులు చెయ్యలేదని కనీసం గ్రీజు వంటి మెయింటినెన్స్ పనులు చేయలేదని అన్నారు. వ్యవసాయాన్ని, రైతులను అసలు పట్టించుకోలేదన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు సాగునీటి వ్యవస్థను గాడిలో పెట్టి రైతాంగానికి మేలు జరిగే విధముగా అభివృద్ధి పనులను చేపడుతున్నారని మంత్రి తెలిపారు. జగన్ లస్కర్లకు జీతాలు ఎగ్గొడితే చంద్రబాబు జీతాలు ఇచ్చి ఆదుకున్నారన్నారు .

జగన్ రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేయగా నేడు చంద్రబాబు అన్నదాత సుఖీభవ కింద 20 వేలు కూటమి ప్రభుత్వం అందిస్తుందని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమాల్లో పెనుమదం గ్రామ సర్పంచ్ తానేటి బాబూరావు సాగునీటి సంఘం అధ్యక్షులు దేవరపు దొరబాబు తహసీల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్, ఎంపీడీఓ జి మంగాదేవి ఎంపీపీ సబ్బితి సుమంగళి ఎంపీటీసీ మానేపల్లి శ్రీధర్ టీడీపీ నాయకులు రాచకొండ విశ్వనాదం తంగెళ్ల పురుషోత్తం ఎన్ శ్యాంబాబు, జనసేన నాయకులు బోనం నర్సయ్య జిన్నూరు నీటి సంఘం అధ్యక్షులు దేవళ్ళ రామకోటి దాసరి రత్నంరాజు కడలి ఆంజనేయులు గుమ్మాపు జగజీవరావు తోట అనిల్ ఎల్లమెల్లి వెంకటరావు తదితర టీడీపీ బిజెపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమిని సుఖ సంతోషాలతో జరుపుకోవాలి..

**బాపట్ల, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)**

శ్రీరామనవమి పండుగ సందర్భంగా రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణశాఖ మంత్రి మరియు జిల్లా ఇన్ చార్జి మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, జిల్లా ఎస్. పి తుషార్ డూడి శనివారం ఒక ప్రకటనలో జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరామనవమి పండుగను ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

## శ్రీరాముని కరుణా కటాక్షాలు ప్రతీ ఒక్కరి పైన ఉండాలి

**ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు**

**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** జగధాభిరాముడు , సకల గుణాభీరాముడు శ్రీరామ చంద్రుని ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు అన్నారు.శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు ,అధికార యంత్రాంగానికి , వైఎస్సార్సీపీ నాయకులకు , కార్యకర్తలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ ప్రతీ ఒక్కరికీ సుఖ సంతోషాలను , ఆరోగ్యాన్ని అందించాలన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యపాలన చేసిన శ్రీరాముడు ప్రతీ ఒక్కరికీ ఆదర్షమన్నారు. ఆయన ధర్మ పాలన , అన్నదమ్ముల మధ్య ఉన్న అనురాగం , ప్రేమ ప్రతీ ఒక్కరికీ ఆయన జీవితం ఆదర్శమని తెలిపారు. ప్రతీ ఒక్కరూ శ్రీరాముని బాటలో నడవాలని , ఆనందోత్సహాల మధ్య పండుగ జరుపుకోవాలని కోరారు.




## ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**భక్తిభావంతో ప్రతీ ఒక్కరూ వెల్లువిరియాలి**

**శ్రీరామ నవమి పండగను ప్రతీ ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలి**

**వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు**

**శ్రీకాకుళం ,ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ,ప్రతీ ఒక్కరూ భక్తి భావంతో వెల్లువిరిరియాలని వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు అన్నారు. శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయన శ్రీకాకుళం జిల్లా ప్రజలకు , ప్రజాప్రతినిధులకు , అధికార యంత్రాంగానికి , వైఎస్సార్సీపీ నాయకులకు , శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరామ నవమి పండుగను ప్రతీ ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. ఆ శ్రీరామ చంద్రుని కరుణా కటాక్షాలు ప్రతీ ఒక్కరి పైన ఉండాలని , ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. శ్రీరామ నవమి శుభవేళ ప్రతీ ఒక్క ఇంటిలో వెలుగులు నిండాలని కోరారు.



## బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించించిన : వైసిపి నాయకులు



**బద్వేల్ ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి న్యూస్)** ఈ రోజు స్వతంత్ర సమర యోధుడు మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 117 వ జయంతి సందర్భంగా స్థానిక పట్టణంలోని సిద్ధవటం రోడ్డునందున్న బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పట్టణ అధ్యక్షులు సుందర రామిరెడ్డి, వైస్ చైర్మన్ గోపాలస్వామి, రాష్ట్ర బూత్ కన్వీనర్ల ప్రధాన కార్యదర్శి యద్దారెడ్డి, మండలాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నాగేశ్వర రావు, సీనియర్ నాయకులు బిజ్జం రమణ, లక్ష్మీ రెడ్డి, కౌన్సిలర్ హసన్, మైనారిటీ నాయకులు షఫీ, సరిటాల మౌలాలి, షరీఫ్,నారాయణ,ప్రతాప్, మురళి,చరణ్, కేశవ,రుద్ర. శివ, పెడమర్ల హరి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి..

**అనకాపల్లి, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** భారత మాజీ ఉప ప్రధాని, గొప్ప సమాజ సేవకుడు డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతిని అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లి మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఇ.శ్రీనివాసులు, ఇతర పోలీస్ అధికారులు కలిసి డా. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పుష్పమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ "డా. బాబు జగ్జీవన్ రామ్ గారు నేటి తరానికి ఆదర్శప్రాయుడు అని,, అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం అందించేందుకు, సమానత్వం స్థాపించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయం అన్నారు. భారతదేశ రాజ్యాంగంలో సామాజిక న్యాయాన్ని సుస్పష్టం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు అని కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, రాజకీయ నాయకుడిగా, పరిపాలనదక్షుడిగా దేశానికి ఆయన ఎంతో సేవలందించారు అని అన్నారు. ఆయన ఆశయాలను అనుసరిస్తూ, సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని అన్నారు. కార్యక్రమంలో ఎస్.బి ఇన్స్పెక్టర్ శ్రీమతి టి.లక్ష్మి , జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్ కు ఘన నివాళి..

**బాపట్ల, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల పురపాలక సంఘ కార్యాలయం లో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు.దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని మేనేజర్ పి.లక్ష్మయ్య అన్నారు.దేశానికి ఆయన చేసిన సేవలు నిరుపమానమన్నారు. దళితుల అభ్యున్నతికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు ఎనలేని కృషిచేశారని ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం కృషిచేద్దాం అని చెప్పారు. కార్యక్రమములో శానిటరీ ఇన్స్పెక్టర్ లు డి. శ్రీనివాసరావు, సి హెచ్. కరుణా,పట్టణ ప్రజలు, పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.



# రైతులను పట్టించుకోలేని వైసీపీ నాయకులను నిలదీయండి మంత్రి నిమ్మల

**పోడూరు, ఏప్రిల్ 5, ప్రజాజ్యోతి న్యూస్.**

రాష్ట్రంలో గత వైసిపి ఐదేళ్ల పాలనలో వ్యవసాయాన్ని, రైతులను పట్టించుకోలేని వైసీపీ నాయకులు జెండా జండా పట్టుకుని వస్తే నిలదీయాలని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం పెనుమదం గ్రామంలో శనివారం ఒకే రోజున రూ 1.26 కోట్లతో పంట కాలవలు, డ్రైన్ల వెంబడి నాలుగు రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కాలువల వెంబడి స్వయంగా మోటార్ సైకిల్ నడుపుకుంటూ రైతులు, కూటమి నాయకులతో కలిసి వెళ్లారు.ఆయా ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ప్రజలు మహిళలు మంత్రి రామానాయుడుకు స్వాగతం పలికారు. పూల వర్షం కురిపించి బాణాసంచా కాల్చారు. మంత్రి రామానాయుడు భూమి పూజ జరిపి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాలనలో సాగునీటి వ్యవస్థను, రైతులను గాలికి వదిలేసాడు అన్నారు.

పంట కాలువలు, మురుగు కాలువలలో ఒక తట్ట మట్టి పూడిక తీత పనులు నోచుకోలేదన్నారు.

లాకులు, షట్టర్స్, డోర్స్, రోప్స్ వంటి వాటికి మరమ్మత్తులు మాట అటుంచి కనీసం గ్రీజు వంటి మెయింటినెన్స్ కూడా చేయలేకపోయారు.



చంద్రబాబు సాగునీటి వ్యవస్థను గాడిలో పెట్టి రైతాంగానికి మేలు జరిగే పనులను చేపడు తున్నారన్నారు .జగన్ లస్కర్లకు జీతాలు ఎగ్గొడితే చంద్రబాబు జీతాలు ఇచ్చి ఆదుకున్నారన్నారు .

జగన్ రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేయగా నేడు చంద్రబాబు అన్నదాత సుఖీభవ కింద 20 వేలు కూటమీ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బోనం చిన్నబాబు, ఎంపీపీ సబ్బితి సుమంగళి,సర్పంచ్ తానేటి బాబురావు,మానేపల్లి శ్రీధర్ దేవరపు దొరబాబు, కడలి ఆంజనేయులు, గుమ్మాపు జగజీవరావు,నుటుకుర్తి శ్యాంబాబు, తోట అనిల్ రాచకొండ విశ్వనాథం, దాసరి రత్నరాజు, ఎల్లమెల్లి వెంకటరావు, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్‌కు పలువురు ఘన నివాళులు







గుంతకల్లు ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి): స్వతంత్ర సమరయోధుడు, భారత తొలి దళిత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పలువురు నాయకులు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి ఆదేశాల మేరకు కూటమి నేతలతో కలిసి టిడిపి పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమానాలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా బండారు ఆనంద్ మాట్లాడుతూ భారతదేశానికి బాబూ జగ్జీవన్ రామ్ అందించిన సేవలు చాలా గొప్పవని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొని ఆయనకు నివాళులర్పిం చారు. అణగారిన వర్గాల కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ ఎంఆర్పిఎస్ అణగారిన వర్గాల కోసం పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని ఎమ్మార్పీఎస్ నాయకులు సి.నరసింహులు అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలు సమాజాన్ని ముందుకు నడిపించే శక్తిగా నిలిచాయని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తలారి వెంకటేష్ అన్నారు

యావత్ భారతదేశంలో అణగారిన వర్గాల కులాలకు అభ్యుదయానికి బాటలు వేస్తూ పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సంక్షేమం కోసం ఎన్నో చట్టాలను రూపొందించిన గొప్ప మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ వై.భీమలింగ ఆయన సేవలను కొనియాడారు.

**జగ్జీవన్ రామ్ కు దళిత మహాసభ నాయకులు ఘన నివాళులు**

అణగారిన వర్గాల హక్కుల సాధన హక్కుల కోసం ఆయన జీవితాంతం సాగించిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ గుంతకల్లు కమిటీ సభ్యులు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత మహాసభ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్పిపి ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులు

గుంతకల్లు పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 117వ జయంతి సందర్భంగా గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు అతని కూతురు గుంతకల్ మున్సిపల్ చైర్పర్సన్ నైరుతి రెడ్డి వైఎస్ఆర్పిపి నాయకులు కార్యకర్తలతో కలిసి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయం సమానత్వం కోసం అట్టడుగు వర్గాల తరపున అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని, భారతదేశ రాజకీయాలలో ఎంతో ప్రభావవంతమైన నాయకుడు మాత్రమే కాకుండా నిస్వార్థ సేవకు న్యాయపోరాటానికి ప్రతిక అని ఆయన సేవలు గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ కు నివాళులు**


గుంతకల్లు పట్టణంలోని ఆర్ఆర్బి బంగ్లా వద్ద గల డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ శ్రీనివాసులు,పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశం సమర్థం కోసం, దేశ ఐక్యత కోసం, లౌకికతత్వం,సమానత్వం, సౌభ్రాతృత్వం ఉండాలని బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం కుల మతాలకు అతీతంగా కుల వివక్షత పై పోరాటం చేసిన మహా యోధుడు అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలో సామాజిక కార్యకర్త అయిన మహనీయుల ఆశయాలు ప్రజలకు తెలియపరుస్తూ సమాజం కోసం పనిచేసే సామాజిక కార్యకర్త స్టాన్లీ బాబుని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తలారి వెంకటేష్, జిల్లా నాయకులు నరసింహులు, పట్టణ నాయకులు శ్రీనివాసులు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొలిమి రామాంజనేయులు, బిజెపి ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి స్టాన్లీ బాబుకు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

# తిరుపతిలో జనసేన ప్రజా దర్బాలో ముంపు సమస్యలపై ఎమ్మెల్యేకు మాజీ కౌన్సిలర్ నాగభూషణం విజ్ఞప్తి.

**ఏప్రిల్ 5,(ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి**

తిరుపతి: జనసేన పార్టీ తరఫున ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శనివారం ఉదయం నిర్వహించిన ప్రజాదర్బార్‌కు ప్రజల నుంచి మొత్తం 35 వినతులు అందాయి. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగింది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వినడానికి ఎమ్మెల్యే సిద్ధంగా ఉండగా, వివిధ శాఖలకు సంబంధించిన పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వినతుల్లో అత్యధికంగా మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించినవి 15గా ఉండగా, రెవెన్యూ శాఖకు చెందిన 3, దేవాదాయ శాఖ మరియు టిటిడికు సంబంధించి ఒక్క వినతి వచ్చింది. పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి 5, నీటిపారుదల శాఖకు సంబంధించిన ఒకటి, అలాగే ఏపీ ఎస్పీడీసీఎల్ కు రెండు, ఏపీఎంఎస్‌డీసీకి ఒకటి, సహకార శాఖకు సంబంధించిన ఒక వినతిపత్రం అందాయి.

ఈ వినతులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు.



ప్రజా దర్బా సందర్భంగా మాజీ కౌన్సిలర్ నాగభూషణం, కార్పొరేటర్ నరసింహా అచ్చారి నగర తూర్పు ప్రాంతాల్లో వర్షాకాలంలో ముంపు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే తిరుమల కొండ దగ్గర కాంటూర్ కందకాలు నిర్మించి వర్షపు నీటిని బాలాజీ రిజర్వాయర్‌కు మళ్లించే ఏర్పాటు చేయాలని వారు వినతిలో పేర్కొన్నారు. ప్రజాదర్బార్‌లో మున్సిపల్ మేనేజర్ హుసేన్, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏడి రామాంజనేయులు, ఎన్డీఏ కూటమి నాయకులు రాజా రెడ్డి, మహేష్ యాదవ్, బాబ్జీ, ఆకేపాటి సుభాషిణి, రాజేష్ యాదవ్, కార్పొరేటర్లు ఎస్‌కే బాబు, నరసింహా అచ్చారి, బాలిశెట్టి కిషోర్, అనిల్ రాయల్, పగడాల మురళీ, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, పోటుకూరు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ బీసీ వెల్ఫేర్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా ఉప్పాల శివలక్ష్మి...

**బాపట్ల జిల్లా ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**



ఆంధ్రప్రదేశ్ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా ఉప్పల శివలక్ష్మిని అసోసియేషన్ అధ్యక్షులు కేశన శంకర్ రావు నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. శనివారం 5 తేదీ నుంచి ఉత్తర్వులు అమలులో కి వస్తాయని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## శ్రీ పద్మావతి అమ్మవారి సేవలో భారత ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ.



**ఏప్రిల్ 5,(ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి**





తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని . భారత ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ శక్తి కాంత దాస్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.శనివారం శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనార్థం ఆలయానికి విచ్చేసిన ప్రిన్సిపల్ సెక్రెటరీకి ఆలయం వద్ద ఘన స్వాగతం లభించింది. ముందుగా ఆలయం వద్ద చేరుకున్న శక్తికాంత దాస్ కు ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ముందుగా ధ్వజ స్తంభానికి మొక్కులు తీర్చుకున్నానంతరం శ్రీ పద్మావతి అమ్మవారి మూలమూర్తిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు అమ్మవారి శేష వస్త్రంతో సన్మానించి వేద ఆశీర్వాదం చేయగా అధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో గోవిందరాజన్, ఏఈఓ దేవరాజులు, ఏవిఎస్ఓ సతీష్ కుమార్, సూపరింటెండెంట్ రమేష్, ఆలయ సీనియర్ అర్చకులు బాబు స్వామి తిరుచానూరు తదితరులు పాల్గొన్నారు.

## జగజ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో అన్మోల్ అవిజిత్



**తూర్పుగోదావరి జిల్లా, తాళ్లపూడి మండలం, ఏప్రిల్5,ప్రజాజ్యోతి న్యూస్‌ల** భారత దేశ మాజీ ఉప ప్రధాని, సమతావాది బాబూ జగ్జీవన్ రామ్ జీవితం






చిరస్మరణీయం, ఆదర్శనీయనీ జగజ్జీవన్ రామ్ మనవలు లోక్ సభ మాజీ స్పీకర్ కుమారుడు అన్మోల్ అవిజిత్ పేర్కొన్నారు పెద్దేవం గ్రామంలో నూతన విగ్రహావిష్కరణకు ఆయన చేతుల మీదుగా భారీ జన సమూహా నడుమ ఆవిష్కరణ చేయడం జరిగినది.నూతన విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి సందర్భంగా స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించడం జరిగినది ఇంతటి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినందుకు పెద్దేవం గ్రామ ప్రజలకు మరియు కమిటీ సభ్యులకు ఆయన అభినందనలు తెలియజేశారు. అలాంటి గొప్ప వారిని స్ఫూర్తిగా తీసుకుని యువత అంతా ముందుకు సాగాలని తెలిపారు కమిటీ సభ్యులు. అవిజిత్ కు ఘన సన్మానం చేయడం జరిగింది పలువురు వక్తలుమాట్లాడుతూ బడుగులు బలహీనుల కోసం ఆయన సేవలు చిరస్మరణీయమనీ కొనియాడారు ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా అందరునాయకులు మరియు గ్రామ చుట్టుప్రక్కల గ్రామస్తులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు మండలంలోని అన్ని గ్రామాలలో జయంతి ఉత్సవాలను ఘనంగా జరిపించారు

## శ్రీ పద్మావతి అమ్మవారి సేవలో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి .




**ఏప్రిల్ 5,(ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని . సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. టీటీడీ ఈవో జే. శ్యామలరావు దర్శన ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.శనివారం శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనార్థం ఆలయానికి విచ్చేసిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఆలయం వద్ద ఘన స్వాగతం లభించింది. ముందుగా ఆలయం వద్ద చేరుకున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ధ్వజ స్తంభానికి మొక్కులు తీర్చుకున్నానంతరం శ్రీ పద్మావతి అమ్మవారి మూలమూర్తిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు అమ్మవారి శేష వస్త్రంతో సన్మానించి వేద ఆశీర్వాదం చేయగా టిటిడిఈఓ జే.శ్యామల రావు తీర్థ ప్రసాదాలు అందజేసారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో గోవిందరాజన్, ఏఈఓ దేవరాజులు, ఏవిఎస్ఓ సతీష్ కుమార్, సూపరింటెండెంట్ రమేష్, ఆలయ సీనియర్ అర్చకులు బాబు స్వామి తిరుచానూరు తదితరులు పాల్గొన్నారు.

# థైరాయిడ్ మందులు మానేస్తున్నారా..




థైరాయిడ్ మందులు మధ్యలో మానేస్తే మీ శరీరంలో థైరాయిడ్ హార్మోన్ స్థాయిలు తగ్గిపోతాయి. ప్రత్యేకించి మీకు హైపోథైరాయిడిజం ఉంటే అది మరిన్ని అనర్థాలకు దారి తీస్తుంది. మీ శరీరం అవసరమైన థైరాయిడ్ హార్మోన్‌ను ఉత్పత్తి చేయదు. ఇలా ఉన్నట్టుండి థైరాయిడ్ మందులు ఆపేయడం అంత మంచిది కాదని నిపుణులు అంటున్నారు. ఒక వేళ మీకు ఇప్పటికే థైరాయిడ్, హైపో థైరాయిడిజం ఉండి మీరు గనకు మందులు మానేస్తే మీలో దీనికి సంబంధించిన లక్షణాలు మరింత ఎక్కువవుతాయి. ఉదాహరణకు ఎప్పుడూ అలిసిపోయినట్టుగా, శక్తి లేనట్లు అనిపించడం. బరువు పెరగడం, చలిని తట్టుకోలేకపోవడం, మలబద్ధకం, జుట్టు రాలిపోవడం, కండరాలు బలహీనంగా అవ్వడం కొన్నిసార్లు డిప్రెషన్ లక్షణాలు కనిపించడం వంటివి కనిపిస్తాయి. అంతేకాదు గుండె వేగంగా కొట్టుకోవడం, గొంతు బొంగురుపోవడం, రుతుక్రమంలో మార్పులు, ముఖం కాళ్లు చేతుల్లో వాపులు ఇవన్నీ హైపో థైరాయిడిజం లక్షణాలు. మొదటి వారంలో థైరాయిడ్ హార్మోన్ స్థాయిలు తగ్గడం ప్రారంభించినప్పుడు కొంతమందికి తేలికపాటి అలసట, నీరసం వంటి లక్షణాలు కనిపించవచ్చు. అదే ఒక నాలుగు వారాల పాటు మందులు వేసుకోవడం మానేస్తే.. ఈ లక్షణాలు మరింత ముదిరి ఇబ్బంది పెడతాయి. థైరాయిడ్ మందులు మానేయడం వల్ల జీవక్రియ మందగిస్తుంది, దీని ఫలితంగా బరువు పెరగడం, చలికి సున్నితత్వం అలసట వస్తుంది. శరీరం తగినంత థైరాయిడ్ హార్మోన్లను తయారు చేయడంలో ఇబ్బంది పడుతోంది.ఔషధం అకస్మాత్తుగా ఆపివేసినప్పుడు, మానసిక స్థితిలో మార్పులు, నిరాశ మరియు శక్తి లేకపోవడం వంటి లక్షణాలు మళ్లీ కనిపించవచ్చు లేదా అధ్వాన్నంగా మారవచ్చు.ఆపడం వల్ల శక్తి హెచ్చుతగ్గులు, క్రమరహిత ఋతుస్రావం, జుట్టు రాలడం మరియు జీవక్రియ అసమతుల్యత వంటి తక్షణ పరిణామాలు ఉండవచ్చు. చికిత్స చేయని హైపోథైరాయిడిజం వల్ల గుండె జబ్బులు, బోలు ఎముకల వ్యాధి, వంధ్యత్వం మరియు అభిజ్ఞా క్షీణత ఎక్కువగా సంభవిస్తాయి. గర్భధారణ సమయంలో మందులు తీసుకోవడం మానేయడం వల్ల గర్భస్రావం, ముందస్తు జననం మరియు పుట్టుకతో వచ్చే అసాధారణతలు పెరిగే ప్రమాదం ఉంది. స్థిరమైన హార్మోన్ స్థాయిలను నిర్ధారించడానికి, థైరాయిడ్ మందులను ప్రతిరోజూ ఖాళీ కడుపుతో తీసుకోవాలి. హార్మోన్ల స్థిరత్వాన్ని కాపాడుకోవడానికి, ఆరోగ్య పరిస్థితిని బట్టి మోతాదు మారుతుంది మరియు క్రమం తప్పకుండా పర్యవేక్షించాల్సిన అవసరం ఉంది. రోగుల హార్మోన్ల స్థాయిలు స్థిరీకరించబడిన తర్వాత మరియు వారి లక్షణాలు తగ్గిన తర్వాత వారి మందులు తీసుకోవడం మానేయమని వైద్యుడు సలహా ఇవ్వాలి. క్రమం తప్పకుండా థైరాయిడ్ పనితీరును పరీక్షించడం వల్ల మందులు మానేయడం వల్ల కలిగే ఏవైనా ప్రతికూల ప్రభావాలను గుర్తించడంలో మరియు మార్పులను అంచనా వేయడంలో సహాయపడుతుంది. మందులు హఠాత్తుగా ఆపేయడం సాధారణంగా మంచిది కాదు. ఇది లక్షణాలు త్వరగా తీవ్రంగా తిరిగి రావడానికి దారితీస్తుంది. మీరు థైరాయిడ్ మందులు ఆపాలని ఆలోచిస్తుంటే, ముందుగా మీ వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. వారు మీ పరిస్థితిని అంచనా వేస్తారు, మీరు ఆపడం సురక్షితమో కాదో నిర్ణయిస్తారు అవసరమైతే క్రమంగా ఎలా ఆపాలో మీకు మార్గనిర్దేశం చేస్తారు. కొన్ని సందర్భాల్లో, తాత్కాలిక థైరాయిడ్ పనిచేయకపోవడం (ఉదాహరణకు, గర్భధారణ సమయంలో) వంటి వాటిలో, డాక్టర్ పర్యవేక్షణలో మందుల మోతాదును క్రమంగా తగ్గించి పూర్తిగా ఆపేయవచ్చు. అయితే, ఇది మీ థైరాయిడ్ హార్మోన్ స్థాయిలను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ వైద్యుల పర్యవేక్షణలోనే చేయాలి.

## లేత వయసులోనే మెదడుకి వృద్ధాప్యం!




సాధారణంగా వయస్సు పెరిగే కొద్దీ మెదడు సామర్థ్యం కూడా తగ్గి మెదడు వృద్ధాప్యం సంభవిస్తుంది. దీనివల్ల వృద్ధులలో జ్ఞాపకశక్తి కోల్పోవడం, చిత్తవైకల్యం ఎక్కువగా కనిపిస్తుంటాయి. కానీ వయస్సు మాత్రమే కాదు కొన్ని కారణాల వల్ల వృద్ధాప్యం రాకముందే ఇలా మెదడు వృద్ధాప్యంలోకి అడుగు పెడుతున్నట్లు తాజా అధ్యయనాలు వెల్లడించాయి. వయసు పెరిగే కొద్దీ సాధారణంగా శారీరక బలం కూడా తగ్గుతుంది. వయసు పెరిగే కొద్దీ కంటి చూపు, వినికిడి శక్తి, మెదడు శక్తి వంటి శక్తి స్థాయిలు, చురుకుదనం తగ్గుతుంటాయి. ఆరోగ్య సమస్యలు కూడా సాధారణంగా 60 ఏళ్ల తర్వాత కనిపిస్తాయి. అలాగే వయస్సు పెరిగే కొద్దీ మెదడు సామర్థ్యం కూడా తగ్గి మెదడు వృద్ధాప్యం సంభవిస్తుంది. దీనివల్ల వృద్ధులలో జ్ఞాపకశక్తి కోల్పోవడం, చిత్తవైకల్యం ఎక్కువగా కనిపిస్తుంటాయి. కానీ వయస్సు మాత్రమే కాదు కొన్ని కారణాల వల్ల వృద్ధాప్యం రాకముందే మెదడు వృద్ధాప్య సంకేతాలను చూపించడానికి కారణమవుతాయని ది లాన్సెట్‌లోని ఓ నివేదిక తెలిపింది. చిన్న వయసులోనే నిశ్చలంగా ఉండే, అనారోగ్యకరమైన జీవనశైలి మెదడు జీవితకాలాన్ని క్రమంగా తగ్గిస్తుందని ఈ నివేదిక వెల్లడించింది. సరళంగా చెప్పాలంటే మెదడు వృద్ధాప్యం అంటే ఒక వ్యక్తి వయస్సు పెరిగే కొద్దీ అతని మెదడు పనితీరు, సామర్థ్యం, నిర్మాణంలో క్షీణత సంభవించడం. మెదడు ప్రతి సెకనుకు పది లక్షలకు పైగా కొత్త నాడీ కనెక్షన్లను ఏర్పరుస్తుంది. ఆరు సంవత్సరాల వయస్సు, యుక్తవయస్సు వచ్చేసరికి, మెదడు పరిమాణం దాని పరిమాణంలో దాదాపు 90 శాతం వరకు పెరుగుతుంది. మెదడు సామర్థ్యం 30 - 40 సంవత్సరాల మధ్య తగ్గడం ప్రారంభమవుతుంది. 60 సంవత్సరాల తర్వాత మెదడు సామర్థ్యం క్షీణత రేటు పెరుగుతుంది. ఇదే మెదడు వృద్ధాప్యం. ది లాన్సెట్‌లోని ఒక నివేదిక ప్రకారం.. వయస్సు మాత్రమే కాకుండా నిశ్చలమైన, అనారోగ్యకరమైన జీవనశైలి కూడా మెదడు వృద్ధాప్యాన్ని వేగవంతం చేస్తుందని వెల్లడించింది. ది లాన్సెట్‌లోని ఒక నివేదిక ప్రకారం నిశ్చల, అనారోగ్యకరమైన జీవనశైలి వయస్సుకు ముందే మెదడు వృద్ధాప్యాన్ని వేగవంతం చేస్తుందని పరిశోధకులు కనుగొన్నారు. అనారోగ్యకరమైన, నిశ్చల జీవనశైలి మెదడు వృద్ధాప్యానికి కారణం. ఈ క్రమం తప్పకుండా వ్యాయామం, శారీరక శ్రమ, హృదయ సంబంధ ఫిట్‌నెస్, ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం అన్నీ మెదడు వృద్ధాప్య లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది అభిజ్ఞా సామర్థ్యాన్ని పెంచడంలో, చిత్తవైకల్యం ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

## వంధ్యత్వానికి ప్రధాన కారణం అదేనట..?



భారతదేశంలో వంధ్యత్వం ఒక పెద్ద సమస్యగా మారుతోంది. స్త్రీలు అయినా, పురుషులు అయినా.. ప్రతి ఒక్కరూ దాని బాధితులుగా మారుతున్నారు. చెడు ఆహారపు అలవాట్లు, అనారోగ్యకరమైన జీవనశైలి వంధ్యత్వానికి ప్రధాన కారణాలుగా వైద్య నిపుణులు చెబుతున్నారు. భారతదేశంలో వంధ్యత్వం ఒక పెద్ద సమస్యగా మారుతోంది. స్త్రీలు అయినా, పురుషులు అయినా.. ప్రతి ఒక్కరూ దాని బాధితులుగా మారుతున్నారు. చెడు ఆహారపు అలవాట్లు, అనారోగ్యకరమైన జీవనశైలి వంధ్యత్వానికి ప్రధాన కారణాలుగా వైద్య నిపుణులు చెబుతున్నారు. పెళ్లైన తరువాత.. గర్భం దాల్చాలనే లక్ష్యంతో ఒక జంట తమ భాగస్వామితో ఒక సంవత్సరం పాటు లైంగిక సంబంధం కలిగి ఉన్నప్పటికీ.. ఇంకా బిడ్డను కనలేకపోతే, దానిని వంధ్యత్వం అంటారు అని నిపుణులు అంటున్నారు. వ్యక్తిగత పరిశుభ్రత సరిగ్గా పాటించకపోవడం వల్ల ఇన్ఫెక్షన్లు వస్తాయని గైనకాలజిస్ట్ డాక్టర్ చంచల్ శర్మ అంటున్నారు. ఈ ఇన్ఫెక్షన్ మహిళల పునరుత్పత్తి అవయవాలకు వ్యాపిస్తుంది. నేటి కాలంలో, ఆహారపు అలవాట్లు చాలా చెడ్డవిగా మారాయి. చెడు ఆహారపు అలవాట్లు మహిళల రోగనిరోధక శక్తిని ప్రభావితం చేస్తాయి. నేటి కాలంలో, కెరీర్ కారణంగా మహిళలు ఆలస్యంగా వివాహం చేసుకుంటారు.. ఇది సంతానోత్పత్తిని ప్రభావితం చేస్తుంది.. మహిళలు బిడ్డను కనడంలో సమస్యలను ఎదుర్కొంటారు. అంతేకాకుండా పురుషులలో కూడా వంధ్యత్వం సమస్య పెరుగుతోంది. పురుషుల్లో వీర్యకణాల సంఖ్య తగ్గడం కూడా వంధత్వానికి దారితీస్తుంది.. దీనికి కారణం చెడు ఆహారపు అలవాట్లు, జీవనశైలి కూడా.. అని వైద్య నిపుణులు చెబుతున్నారు.ముఖ్యంగా.. ఉరుకులు పరుగుల జీవితంలో.. పురుషులు, స్త్రీల జీవనశైలి క్షీణిస్తోంది. నిద్రపోయే, మేల్కొనే విధానం మారుతోంది.. క్యాటరింగ్‌లో ఫాస్ట్ ఫుడ్ ట్రెండ్ పెరిగింది. మద్యం, ఇతర మాదకద్రవ్యాలకు బానిస కావడం పెరుగుతోంది. ఈ కారకాలన్నీ వంధ్యత్వానికి కారణమవుతున్నాయి. ఆయుర్వేదం ప్రకారం శమన చికిత్స, శోధన చికిత్స ద్వారా చికిత్స జరుగుతుందని డాక్టర్ చంచల్ చెప్పారు. మొదటి మూడు నెలలు, రోగి శరీరం నుండి మురికి పదార్థాలు తొలగించబడతాయి. దీని తరువాత త్రిదోషాలు అంటే వాత, పిత్త, కఫాలు సమతుల్యమవుతాయి. అప్పుడు గర్భం కోసం ప్రయత్నాలు జరుగుతాయి. దీనితో పాటు, అనేక విషయాలను గుర్తుంచుకోవాలి.. నిపుణుల సూచనలతో ప్రయత్నించడం ద్వారా గర్భం దాల్చవచ్చని పేర్కొన్నారు.

## మెట్లు ఎక్కే సమయంలో మోకాళ్లలో నొప్పి వస్తుందా?



చాలా మందికి నేటి కాలంలో చిన్న వయసులోనే ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఎప్పుడో 60 ఏళ్లకు రావల్సిన జబ్బులు నేటి కాలంలో 45 ఏళ్లు దాటిన వారిలోనూ కనిపిస్తున్నాయి. సాధారణంగా తుంటి నొప్పి, మోకాళ్ల నొప్పి, కీళ్ల నొప్పులు వంటి ఆరోగ్య సమస్యలు వృద్ధాప్యంలో మొదలవుతాయి. నేటి కాలంలో 45 ఏళ్లు దాటిన వారిలో తుంటి నొప్పి, మోకాళ్ల నొప్పి, కీళ్ల నొప్పులు వంటి ఆరోగ్య సమస్యలు మొదలవుతాయి. దీంతో వయసు పెరిగే కొద్దీ కొంతమందికి నడవడం, తిరగడం కష్టమవుతుంది. ముఖ్యంగా మెట్లు ఎక్కడం సరిగ్గా చేయకపోతే, అది తీవ్రమైన సమస్యలకు దారితీయవచ్చని ముంబైలోని పరేల్‌లోని గ్లెనీగల్స్ హాస్పిటల్‌లోని సీనియర్ కన్సల్టెంట్, ఆర్థోపెడిక్ ఆర్థోపెడిక్స్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ అనుప్ ఖత్రి వివరించారు. మెట్లు ఎక్కేటప్పుడు తప్పుడు భంగిమ కారణంగా కీళ్లను మరింత ఒత్తిడికి గురి చేస్తుంది. నిజానికి, మెట్లు ఎక్కేటప్పుడు సగం కాలును మెట్లపై ఉంచే బదులు, పూర్తి పాదంను ఉపయోగించాలి. ముందుగా కుడి కాలును ఉంచాలి. బలహీనమైన కాలును ముందుగా మెట్లపై ఉంచితే, మోకాళ్లలో తీవ్రమైన ఒత్తిడి ఏర్పడి నొప్పి కలిగిస్తుందని ఆయన అన్నారు. మెట్లు ఎక్కేటప్పుడు నిటారుగా ఉండే భంగిమ చాలా ముఖ్యం. మెట్లు ఎక్కేటప్పుడు, శరీరం దీనికి సిద్ధంగా ఉంటుంది. కొంతమంది మెట్లపైకి తొందరగా ఎక్కుతుంటారు. ఇలా చేయకుండా మీ సమయాన్ని వెచ్చించి నెమ్మదిగా మెట్లు ఎక్కాలి. ఇది మోకాళ్లపై అదనపు ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుందని డాక్టర్ చెప్పారు. అలాగే మెట్లు ఎక్కేటప్పుడు హ్యాండ్‌రైల్ ఉపయోగించడం కొంచెం సహాయపడుతుంది. వీలైతే ఎక్కేటప్పుడు బరువైన వస్తువులను మోయకుండా ఉండటం బెటర్. ఎందుకంటే ఇది మీ మోకాళ్లు, తుంటిపై అదనపు ఒత్తిడిని కలిగించి, నొప్పిని పెంచుతుంది. మంచి నాణ్యత గల కుషన్డ్ బూట్లు, పాదరక్షలను ధరించాలి. మీకూ మెట్లు ఎక్కేటప్పుడు కీళ్లలో భరించలేని నొప్పిని అనుభవిస్తే, వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. ఇది చిన్న సమస్యని విస్మరించడం వల్ల నొప్పి మరింత తీవ్రమవుతుంది. రోజుకు నలభై ఐదు నిమిషాల శారీరక శ్రమ, వ్యాయామం మోకాళ్లను బలపరుస్తుంది. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది. ఎక్కువ సేపు కూర్చోవడానికి బదులుగా నడవడం వల్ల మోకాళ్లకు రక్త ప్రసరణ పెరుగుతుంది. ఒకవేళ మీరు నడవలేకపోతే లేదా కొద్దిగా నడిచిన తర్వాత కూడా నొప్పి అనిపిస్తే వెంటనే నిపుణుడిని సంప్రదించి చికిత్స తీసుకోవడం మంచిది.

# బిజినెస్

## నూతన ఎగ్జిమ్ నిబంధనలు ప్రకటించిన ఆర్‌బీఐ



వ్యాపార సౌలభ్యాన్ని ప్రోత్సహించే చర్య ల్లో భాగంగా విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం (ఫెమా)-1999 పరిధిలో ఎగుమతి, దిగుమతి లావాదేవీలకు సంబంధించి సవరించిన ముసాయిదా నిబంధనలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ప్రతిపాదించింది. ఈ సవరించిన ముసాయిదా నిబంధనల ప్రకారం ఎగుమతిదారుకు గడువు తేదీ ముగిసిన రెండేళ్ల తర్వాత కూడా బకాయి సొమ్ము అందకపోయినా, అలా తాను అందుకోవాల్సిన సంచిత బకాయి రూ.25 కోట్లు దాటినా సంబంధిత ఎగుమతిదారుడు అడ్వాన్స్‌గా పూర్తి సొమ్ము చెల్లింపు లేదా వెనక్కి తీసుకోవడానికి వీలు లేని లెటర్ ఆఫ్ క్రెడిట్ హామీ పొందిన తర్వాత మాత్రమే మరిన్ని ఎగుమతులను ఆమోదించవచ్చు. అలాగే బంగారం, వెండి దిగుమతుల విషయంలో అధీకృత డీలర్ అడ్వాన్స్ చెల్లింపులు చేయడానికి ఇక ఏ మాత్రం అనుమతించరు. మరింతగా వ్యాపార సౌలభ్యం కల్పించడం లక్ష్యంగానే ఈ ముసాయిదా నిబంధనలు విడుదల చేసినట్టు ఆర్‌బీఐ తెలిపింది.

## చైనా స్టార్టప్‌ల తరహాలో ఆలోచించాలి



భారత స్టార్టప్ సంస్థలు ఆలోచనలు మారాలని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. చైనా తరహాలో డీప్ టెక్ స్టార్టప్‌లపై దృష్టి పెట్టాలని సూచించారు. స్టార్టప్ మహాకుంబ్ కార్యక్రమంలో పియూష్ గోయల్ మాట్లాడుతూ.. దేశంలోని పలు స్టార్టప్ సంస్థలు ఫుడ్ డెలివరీ, బెట్టింగ్, ఫాంటసీ స్పోర్ట్స్ వంటి యాప్‌లపై ఎక్కువగా ఆలోచన చేస్తోన్నాయన్నారు. ఇలాంటి వాటి వల్ల దిగువ శ్రేణి కార్మికులు తయారై సంపన్నులు కాలు బయటపెట్టకుండా ఆహారం పొందగలుతున్నారన్నారు. మరోవైపు చైనా చైనా సంస్థలు ఎఐ, ఇవిలు, సెమీ కండక్టర్ల రంగాలను ఎంచుకుంటున్నాయన్నారు. భారత్‌లో 1000 డీప్ టెక్ స్టార్టప్‌లు మాత్రమే ఉండటం ఆందోళనకరమన్నారు. ఇక్కడి యువతరం రూ.25 లక్షలు, రూ.50 లక్షలకు తమ గొప్ప ఆలోచనలను విదేశీ కంపెనీలకు అమ్మేసుకుంటున్నారన్నారు. మంత్రి పీయూష్ గోయల్ వ్యాఖ్యలపై జెప్టో సిఇఒ అదిత్ పలిచా తీవ్రంగా స్పందించారు. విమర్శించడం తేలిక అంటూ వ్యాఖ్యానించారు. భారత స్టార్టప్‌లను తక్కువ చేయొద్దని, డీప్‌టెక్ సంస్థల వృద్ధి కోసం ప్రభుత్వం ఎలాంటి సహాయం అందిస్తోందని తెలుపాలని ఇన్ఫోసిస్ మాజీ సిఎఫ్‌ఒ మోహన్‌దాస్ పారు ప్రశ్నించారు.

# మార్కెట్ ట్రంపఫట్
# దాదాపు రూ.10 లక్షల సంపద నష్టం



ట్రంప్ సుంకాలు అంతర్జాతీయంగా వాణిజ్య యుద్ధానికి దారి తీయవచ్చని, అమెరికాను ఆర్థిక మాంద్యంలోకి నెట్టవచ్చన్న భయాందోళనలతో ప్రపంచ దేశాల స్టాక్ మార్కెట్లు భారీ పతనాన్ని చవిచూశాయి. భారత ఈక్విటీ సూచీలూ ఇందుకు అతీతమేమీ కాదు. శుక్రవారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ ఒక దశలో 1,054.81 పాయింట్ల మేర క్షీణించి 75,240.55 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని నమోదు చేసింది. చివరికి సూచీ 930.67 పాయింట్ల (1.22 శాతం) నష్టంతో 75,364.69 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 345.65 పాయింట్లు (1.49 శాతం) కోల్పోయి 22,904.45 వద్దకు జారుకుంది. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్ అండ్ టీ, ఇన్ఫోసిస్ వంటి మార్కెట్ దిగ్గజాలతో పాటు ఐటీ, మెటల్, ఫార్మా రంగ షేర్లలో ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున అమ్మకాలకు పాల్పడటం సూచీల భారీ నష్టాలకు కారణమైంది. ఈక్విటీ మదుపరుల సంపదగా భావించే బీఎసఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.9.98 లక్షల కోట్లు తగ్గి రూ.403.34 లక్షల కోట్లకు (4.73 లక్షల కోట్ల డాలర్లు) పడిపోయింది. ఈ వారంలో సెన్సెక్స్ 2,050.23 పాయింట్లు (2.64 శాతం), నిఫ్టీ 614.8 పాయింట్లు (2.61 శాతం) కోల్పోయాయి. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 23 నష్టపోయాయి. టాటా స్టీల్ 8.59 శాతం క్షీణించి సూచీ టాప్ లూజర్‌గా మిగిలింది. టాటా మోటార్స్ 6.15 శాతం పతనమైంది. ఎల్ అండ్ టీ, అదానీ పోర్ట్స్ 4 శాతానికి పైగా.. ఇండస్‌ఇండ్ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, హెచ్‌సీఎల్ టెక్, టీసీఎస్ 3 శాతానికి పైగా తగ్గాయి. ప్రధాన కంపెనీలతో పోలిస్తే చిన్న, మధ్య స్థాయి షేర్లలో మధ్యాహ్నం నుంచి అమ్మకాలు పోటెత్తాయి. దాంతో బీఎసఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 3.08 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 3.43 శాతం క్షీణించాయి. రంగాల వారీ సూచీలన్నీ నేలచూపు చూశాయి. అత్యధికంగా మెటల్ 6.34 శాతం నష్టపోగా.. క్యాపిటల్ గూడ్స్, ఆయిల్ అండ్ గ్యాస్, కమోడిటీస్, ఇండస్ట్రియల్స్, ఎనర్జీ, రియల్టీ, ఐటీ సూచీలు 3 శాతానికి పైగా తగ్గాయి. ఫారెక్స్ ట్రేడింగ్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ 14 పైసలు క్షీణించి రూ.85.44 వద్ద ముగిసింది. ఈక్విటీ మార్కెట్లో నష్టాలు, విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల పెట్టుబడుల తరలింపు మన కరెన్సీకి గండికొట్టాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు భారీగా తగ్గాయి. బ్రెంట్ రకం క్రూడాయిల్ పీపా ధర ఒకదశలో 6.62 శాతం తగ్గి 65.50 డాలర్లకు దిగివచ్చింది. అంతర్జాతీయ వాణిజ్య అనిశ్చితి నేపథ్యంలో ఇంధన గిరాకీ తగ్గవచ్చన్న అంచనాలు ఇందుకు కారణమయ్యాయి. మన విదేశీ మారకం (ఫారెక్స్) నిల్వలు 5 నెలల గరిష్ఠ స్థాయికి పెరిగాయి. మార్చి 28తో ముగిసిన వారం నాటికి ఫారెక్స్ నిల్వలు మరో 659.6 కోట్ల డాలర్ల మేర పెరిగి మొత్తం 66,539.6 కోట్ల డాలర్లకు చేరాయని ఆర్‌బీఐ వెల్లడించింది. నిల్వలు పెరుగుతుండటం వరుసగా ఇది నాలుగోవారం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబు పేల్చారు. వారి దేశంలోకి దిగుమతయ్యే ఔషధాలపైనా గతంలో ఎన్నడూ లేని విధంగా సుంకాలను త్వరలోనే విధిస్తామని తాజాగా ప్రకటించారు. ఈ నెల 2న సుంకాలు ప్రకటించిన సందర్భంలో ఔషధాలు, సెమీకండక్టర్లకు మినహాయింపునిచ్చిన పెద్దన్న.. ఆకస్మికంగా యూటర్న్ తీసుకోవడం ఈ రెండు ఇండస్ట్రీల వర్గాలను విస్మయానికి గురిచేసింది.

# గోల్డెన్ రూ. 56 వేలకు దిగిరానుందా.?



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్స్ బాదుడుతో అటు స్టాక్ మార్కెట్లు.. ఇటు ఎల్లో మెటల్స్.. మరోవైపు క్రూడ్ ఆయిల్ లాంటివి అన్ని కూడా అతలాకుతలం అవుతున్నాయి. యూఎస్ స్టాక్ మార్కెట్లతో పాటు మన దేశీయ మార్కెట్లు కూడా భారీ స్థాయిలో పతనం కాగా.. ఇప్పుడు బంగారం వంతు వచ్చింది. ఒక్క రోజులోనే 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1750 మేరకు తగ్గింది. అటు 22 క్యారెట్ల బంగారం కూడా రూ. 1610 మేరకు తగ్గుదల కనిపిస్తోంది. అలాగే బిజినెస్ ఎనలిస్టులు రాబోయే రోజుల్లో 40 శాతం మేరకు తగ్గి.. బంగారం ధరలు రూ. 56 వేలకు దిగే ఛాన్స్ ఉందని అంటున్నారు. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 83,990గా ఉండగా.. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 91,630గా ఉంది. ఇక బంగాలురు, చెన్నై, ముంబై, కేరళలో కూడా ఇదే ధర కొనసాగుతోంది. ఇక ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 84,140గా.. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 91,780గా కొనసాగుతోంది. వెండి ధరలు కూడా బంగారం బాటలో పయణిస్తున్నాయి. వరుసగా మూడు రోజుల్లో సుమారు రూ. 6100 మేరకు తగ్గింది వెండి ధర. లక్షల్లో కొనసాగిన వెండి ధరలు ఇప్పుడు రూ. 98,900కి చేరింది. హైదరాబాద్‌లో ప్రస్తుతం కేజీ వెండి ధర రూ. 1,07,900గా ఉంది. కేరళ, చెన్నైలోనూ ఇదే ధర కొనసాగుతోంది. ఇక ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరులో కేజీ వెండి ధర రూ. 98,900గా నమోదైంది.

## తిలక్ రిటైర్డ్ అవుట్‌పై అసలు విషయం
# బయటపెట్టిన హెడ్ కోచ్ జయవర్దనే





తిలక్ వర్మను రిటైర్డ్ అవుట్ చేయడంపై తీవ్ర వివాదం నెలకొంది. ముంబై ఇండియన్స్ కోచ్ మహేల జయవర్ధనే ఈ నిర్ణయం తనదని, పాండ్యాకు సంబంధం లేదని స్పష్టం చేశాడు. తిలక్ చివరి ఓవర్లలో పరుగులు చేయడంలో ఇబ్బంది పడటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించాడు. ఈ నిర్ణయంపై క్రికెట్ అభిమానులు విమర్శలు గుప్పిస్తున్నారు. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో తిలక్ వర్మ రిటైర్డ్ అవుట్ తీవ్ర వివాదాస్పదమైంది. తిలక్‌ను అలా వెనక్కి పంపడంపై ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్ధిక్ పాండ్యా విమర్శలు ఎదుర్కొంటున్నాడు. 7 బంతుల్లో 24 పరుగులు అవసరమైన సమయంలో సాంట్నర్ కోసం తిలక్ వర్మను రిటైర్డ్ అవుట్ చేయడంతో క్రికెట్ అభిమానులు ఆగ్రహంగా ఉన్నారు. అయితే.. ఈ విషయంలో ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ మహేల జయవర్దనే తాజాగా స్పందించాడు. ఈ విషయంలో కెప్టెన్ హార్ధిక్ పాండ్యా తప్పేమీ లేదని, తిలక్ వర్మను రిటైర్డ్ అవుట్‌గా బయటికి రావాల్సిందిగా నేను కోరానంటూ వెల్లడించాడు. అది తాను తీసుకున్న నిర్ణయమని, ఈ నిర్ణయంతో పాండ్యాకు ఎలాంటి సంబంధం లేదంటూ క్లారిటీ ఇచ్చాడు. నిజానికి తిలక్ వర్మ మిడిల్ ఓవర్స్‌లో చాలా బాగా బ్యాటింగ్ చేశాడని, సూర్యకుమార్ యాదవ్‌తో కలిసి మంచి పార్ట్నర్‌షిప్ నెలకొల్పాడని, కానీ, చివర్లో గేర్ మార్చి వేగంగా ఆడతాడని చాలా సేపు ఎదురు చేశామని, అందుకోసం తిలక్ కూడా చాలా ప్రయత్నించినా.. అతనికి షాట్లు కనెక్ట్ అవ్వలేదని జయవర్దనే పేర్కొన్నాడు. ఎంత ప్రయత్నించినా.. షాట్లు కనెక్ట్ కాకపోవడంతో, ఒక ఒక్క బ్యాటర్ ఫ్రెష్ మైండ్‌తో క్రీజ్‌లో ఉంటే బాగుంటుందని భావించి, తిలక్‌ను వెనక్కి పిలిచి సాంట్నర్‌ను బ్యాటింగ్‌కు పంపినట్లు హెడ్ కోచ్ వెల్లడించాడు. 19వ ఓవర్ ఐదో బంతి తర్వాత తిలక్ వర్మ రిటైర్డ్ అవుట్‌గా బయటికి రావడంతో అంతా షాక్ అయ్యారు. అతని స్థానంలో సాంట్నర్ బ్యాటింగ్‌కి ఎందుకు వస్తున్నాడో ఎవరికీ అర్థం కాలేదు. అప్పటికీ ముంబై విజయానికి 7 బంతుల్లో 24 పరుగులు కావాలి. అది అసాధ్యం కాకపోయినా.. అంత ఈజీ అయితే కాదు. కానీ, నాన్‌స్ట్రైకింగ్‌లో కెప్టెన్ హార్ధిక్ పాండ్యా ఉండటంతో అతను బిగ్ హిట్స్ కొడతాడంటూ ముంబై అభిమానుల్లో కాస్త ఆశ ఉంది. అయితే.. తిలక్ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన సాంట్నర్ 19వ ఓవర్ చివరి బంతికి రెండు పరుగులు తీసి.. చివరి ఓవర్‌లో పాండ్యాకు బ్యాటింగ్ ఇచ్చాడు. 6 బంతుల్లో 22 పరుగులు అవసరమైన క్రమంలో లక్నో బౌలర్ అవేశ్ ఖాన్ వేసిన చివరి ఓవర్ తొలి బంతికే పాండ్యా సిక్స్ కొట్టడంతో ముంబై విజయంపై ఆశలు చిగురించాయి.

## రాయల్స్ కెప్టెన్సీ చేపట్టనున్న హార్డ్ హిట్టర్!



ఐపీఎల్ 2025లో చండీగఢ్ వేదికగా పంజాబ్ కింగ్స్ మరియు రాజస్థాన్ రాయల్స్ మధ్య కీలకమైన పోరు జరగనుంది. శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలోని పంజాబ్ రెండు విజయాలతో జోష్ మీద ఉండగా, జట్టు మార్చకుండా అదే బలంతో బరిలోకి దిగుతుంది. సంజు శాంసన్ గాయం నుండి కోలుకుని తిరిగి కెప్టెన్సీ చేపట్టనున్నాడు. ఫాంటసీ ఆటగాళ్లలో శ్రేయస్, అర్షదీప్, హసరంగ టాప్ పిక్స్‌గా ఉండగా, నేహల్ వధేరా, ప్రియాంశ్ లాంటి డిఫరెన్షియల్స్‌కు అవకాశం ఉంది. ఐపీఎల్ 2025లో నేడు, మహారాజా యదవీంద్ర ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, చండీగఢ్ వేదికగా శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలోని పంజాబ్ కింగ్స్ మరియు సంజు శాంసన్ నాయకత్వంలోని రాజస్థాన్ రాయల్స్ మధ్య హోరాహోరీ పోరుకు రంగం సిద్ధమైంది. పాయింట్స్ టేబుల్‌లో టాప్‌లో ఉన్న పంజాబ్, ఇప్పటికే రెండు విజయాలతో మంచి ఊపుమీద ఉంది. కాగా, రాజస్థాన్ మూడు మ్యాచ్‌ల్లో కేవలం ఒకటి మాత్రమే గెలిచి తొమ్మిదో స్థానంలో ఉంది. తన వేలి గాయం కారణంగా ఈ మ్యాచ్‌ల్లో జట్టును నడిపించని సంజు శాంసన్, ఇప్పుడు తిరిగి నాయకత్వ బాధ్యతలు చేపట్టనున్నాడు. రియన్ పరాగ్ గత మ్యాచ్‌ల్లో కెప్టెన్‌గా వ్యవహరించగా, ఇప్పుడు తిరిగి శాంసన్ లీడ్ చేస్తాడు. పంజాబ్ కింగ్స్ తమ గత విజయాల దృష్ట్యా జట్టులో ఎలాంటి మార్పులు చేయనట్టు కనిపిస్తోంది. పంజాబ్ కింగ్స్ మరియు రాజస్థాన్ రాయల్స్ మధ్య ఐపీఎల్ 2025 18వ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ చండీగఢ్‌లోని మహారాజా యదవీంద్ర సింగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, ముల్లాన్పూర్‌లో జరుగుతుంది. పంజాబ్ కింగ్స్ తమ గత మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌పై ఎనిమిది వికెట్ల తేడాతో విజయం సాధించింది.

# స్పోర్ట్స్

## ముంబైతో మ్యాచ్.. రిషబ్ పంత్‌కు జరిమానా..



లక్నో సూపర్ గెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్‌కు బిగ్ షాక్ తగిలింది.అతనికి ఐపిఎల్ యాజమాన్యం జరిమానా విధించింది. శుక్రవారం రాత్రి ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా పంత్ కు ఫైన్ వేసినట్లు బిసిసిఐ వెల్లడించిది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి ఆర్టికల్ 2.22 ఉల్లంఘించినందుకు.. లక్నో కెప్టెన్ రిషబ్ పంత్‌కురూ.12 లక్షల జరిమానా విధించారు. అలాగే, లక్నో బౌలర్ దిగ్వేశ్ రాతీకి రెండో సారి ఫైన్ పడింది. దీంతో దిగ్వేశ్.. తన మ్యాచ్ ఫీజులో 50 శాతం ఫైన్ కట్టాల్సి వచ్చింది. దాంతోపాటు ఓ డీమెరిట్ పాయింట్ ఇచ్చారు. అంతకుముందు పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ అతనికి ఫైన్ తోపాటు ఒక డీమెరిట్ పాయింట్ ఇచ్చారు. దీంతో దిగ్వేశ్ ఖాతాలో డీమెరిట్ పాయింట్ల సంఖ్య రెండుకు చేరుకున్నది. కాగా, రాత్రి ముంబై జట్టుతో జరిగిన మ్యాచ్ లో లక్నో జట్టు 12 రన్స్ తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో జట్టు 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. అనంతరం బరిలోకి దిగిన ముంబై 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 191 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది.




## వారియర్ లుక్‌లో రష్మిక.. పాటతో ఆకట్టుకున్న విజయ్ దేవరకొండ!

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా “ది గర్ల్ ఫ్రెండ్”. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. ఈ రోజు(ఏప్రిల్ 5)రష్మిక బర్త్ డే సందర్భంగా “ది గర్ల్ ఫ్రెండ్” సినిమా నుంచి విశెస్ చెబుతూ కొత్త పోస్టర్, టీజర్ సాంగ్ ‘రేయి లోలోతుల’ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో రష్మిక వారియర్ లుక్ లో గన్, కత్తితో పవర్ ఫుల్ గా కనిపిస్తోంది. ‘రేయి లోలోతుల’ పాటను మ్యూజిక్ డైరెక్టర్ హేషమ్ అబ్దుల్ వాహబ్ బ్యూటిఫుల్ గా కంపోజ్ చేయగా, రాకేందు మౌళి క్యాచీ లిరిక్స్ అందించారు. విజయ్ దేవరకొండ, హేషమ్ అబ్దుల్ వాహబ్, చిన్మయి శ్రీపాద ఆకట్టుకునేలా పాడారు. ఈ పాటలో వచ్చే పోయెమ్ ను డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ రాశారు. ‘రేయి లోలోతుల’ పాట ఎలా ఉందో చూస్తే – ‘రేయి లోలోతుల సితార, జాబిలి జాతర, కన్నులలో వెన్నెలలే కురిసే, మదిమోసే తలవాకిట తడిసే, యెద జారెనే మనసు ఊగెనే, చెలి చెంతలో జగమాగెనే, యెద జారెనే మనసా..’ అంటూ మంచి లవ్ ఫీల్ తో సాగుతుందీ పాట. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో ఉన్న “ది గర్ల్ ఫ్రెండ్” సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.


## క్లీవేజ్ షోతో కళ్ళు చెదరగొడుతున్న దివ్య భారతి



## జూనియర్ ఎన్టీఆర్ నా ఫేవరెట్.. కానీ ఆ విషయంలో భయంగా ఉంది



జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ ‘డ్రాగన్’ సినిమాతో బిజీగా ఉన్నాడు. అటు బాలీవుడ్‌లో హృతిక్ రోషన్ ‘వార్ 2’ మూవీ లోనూ భాగమయ్యాడు. ఈ సినిమా ఆగస్టు 14న విడుదల కానుంది. జార్జియాలో జరిగిన వార్ 2 ఈవెంట్‌లో హృతిక్ ఆసక్తికర విషయాలు వెల్లడించాడు. హృతిక్ మాట్లాడుతూ.. వార్ సినిమా సీక్వెల్ ఎలా ఉంటుందోనని చాలా భయపడ్డాను. కానీ ఇప్పుడీ సినిమా చూస్తుంటే గర్వంగా ఉంది. మొదటి భాగం కంటే కూడా ఇదే మరింత బాగుంటుంది. జూనియర్ ఎన్టీఆర్ నా ఫేవరెట్ కోస్టార్. తను అద్భుతమైన వ్యక్తి, చాలా తెలివైనవాడు. ఒక పాట మినహా మిగతా షూటింగ్ అంతా పూర్తయింది. ఆ పాటలో ఎన్టీఆర్‌తో కలిసి డ్యాన్స్ చేయాలంటే కాస్త భయంగా ఉంది. తను ఎలాగైనా చేయగలడు. నేను కూడా బాగా డ్యాన్స్ చేస్తానని అనుకుంటున్నాను. మీరు మా సినిమాను తప్పక ఆదరించాలి అని చెప్పుకొచ్చాడు. వార్ 2 విషయానికి వస్తే.. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఈ సినిమాను యశ్ రాజ్ ఫిలింస్ బ్యానర్‌పై నిర్మించారు. ఈ మూవీతో తారక్ బాలీవుడ్‌లో ఎంట్రీ ఇవ్వనున్నాడు. హృతిక్ రోషన్ నెక్ట్స్ ‘క్రిష్ 4’ సినిమా చేయనున్నాడు. ఈ చిత్రంతో అతడు దర్శకుడిగా మారనున్నాడు. ‘25 ఏళ్ల క్రితం నిన్ను నటుడిగా ప్రవేశపెట్టాను.. మళ్లీ పాతికేళ్ల తర్వాత నిన్ను దర్శకుడిగా పరిచయం చేస్తుండటం సంతోషంగా ఉంది’ అని హృతిక్ తండ్రి రాకేశ్ ఇటీవల సోషల్ మీడియా పోస్ట్‌లో వెల్లడించాడు.




## శ్రీలీలని అచ్చం నా పెళ్లాంలాగే ఉన్నావన్న నెటిజన్..

### క్రేజీ రియాక్షన్ ఇచ్చిన ముద్దుగుమ్మ

ప్రస్తుతం టాలీవుడ్ స్టార్ హీరోయిన్స్‌లో ఒకరిగా ఉన్న అందాల ముద్దుగుమ్మ శ్రీలీల. తెలుగులో శ్రీలీలకి మంచి అవకాశాలు వచ్చిన వాటిని ఎందుకో వినియోగించుకోలేకపోయింది. తాను చేసిన ప్రాజెక్ట్‌లు ఒక్కొక్కటిగా గాడి తప్పాయి. ఇటీవల వచ్చిన రాబిన్ హుడ్ చిత్రం కూడా శ్రీలీలకి కలిసి రాలేదు. బాలీవుడ్ ఎంట్రీతో ఇప్పుడు నేషనల్ లెవెల్‌లో హాట్ టాపిక్‌గా మారింది. యంగ్ హీరో కార్తీక్ ఆర్యన్‌తో కలిసి ఓ చిత్రం చేస్తుండగా, ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం జోరుగా జరుగుతోంది. అనురాగ్ బసు దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రేమకథా చిత్రం కోసం ఇప్పటికే కొన్ని ఫైర్ లవ్ గ్లింప్స్‌ను విడుదల చేయగా, వాటికి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇద్దరి కెమిస్ట్రీపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఇక సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా కూడా అప్పుడప్పుడు సోషల్ మీడియాలో తన అభిమానులతో చిట్ చాట్ చేస్తుంటుంది. ఈ క్రమంతో తాజాగా ఫాలోవర్స్ అడిగిన ఓ పది ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానాలు చెప్పింది. ‘ఎలా ఉన్నావ్?’ అని ఓ అభిమాని అడిగితే.. ఇలా ఉన్నాను అంటూ ఓ ఫోటోని పోస్ట్ చేసింది శ్రీలీల. ‘మీ ఆరోగ్యం జాగ్రత్త’ అని మరో ఫ్యాన్ అంటే.. ”నాకు సంబంధించిన ప్రతి విషయాన్ని తనే చూసుకుంటుంది” అంటూ తన తల్లితో దిగిన పిక్ ని షేర్ చేసింది. మరో నెటిజన్.. నాకు పరీక్షలు ఉన్నాయి. ఏమైనా టిప్స్ చెబుతావా అని అడగ్గా.. సోషల్ మీడియాకు దూరంగా ఉండు. ఎక్కువసార్లు రివిజన్ చేసుకో., ప్రీవియస్ ఇయర్స్ పేపర్స్ ప్రాక్టీస్ చేసుకో. అలసిపోతే వీడియోలు చూడు, చాట్ జీపీటీ సాయం తీసుకో అని చెప్పుకొచ్చింది. అవి టిప్స్ కాదు, నాకు బాగా ఉపయోగపడ్డాయని శ్రీలీల పేర్కొంది. ఇదే క్రమంలో మరో నెటిజన్ ‘నీ ఫేస్ అచ్చం నా వైఫ్ మాదిరిగా ఉంది’ అని కామెంట్ చేయగా.. ”ఐడియల్ సిచ్యుయేషన్స్ లో నన్ను భార్యగా చేసుకోండి అని నేనంటాను.. అయ్యో, నేను సరదాగా అన్నాను. మీ భార్యకు నా ప్రేమను తెలియజేయండి అని రిప్లై ఇచ్చింది. ఇక స్కిన్ కేర్ టిప్స్ చెప్పమని అడిగితే.. మొటిమలు రావడం ఈ రోజుల్లో సహజం. కాబట్టి మై లవ్లీ యంగ్ లేడీస్ మీరు వాటి గురించి ఏ మాత్రం దిగులు పడొద్దని పేర్కొంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com